

నేడు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

90 అంశాలతో ప్రధాన అజెండా

విశాఖపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ కౌన్సిల్ సాధారణ సమావేశం మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం జరగనున్నది. సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునేందుకు వీలుగా 90 అంశాలతో ప్రధాన అజెండా తయారుచేసి సభ్యులకు అందజేశారు. ఇవికాకుండా టేబుల్ అజెండాగా మరో 35 అంశాలను ప్రతిపాదించినట్టు సమాచారం. మూడు నెలలు తర్వాత జరుగుతున్న సమావేశం కావడంతో అజెండాలో భారీగానే అంశాలను చేర్చారు. ఉద్యోగుల సర్వీస్, భూకేటాయింపులు, వార్డుల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాలే అధికంగా ఉన్నాయి.

హార్బర్‌లో ఫిక్స్‌డ్ జెట్టీలు

మత్స్యకారుల డిమాండ్ మేరకే నిర్మాణం



నిర్మాణంలో ఉన్న జెట్టీ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారుల మాటే నెగ్గింది. వారి డిమాండ్ ప్రకారమే ఫ్లోటింగ్ జెట్టీలకు బదులుగా ఫిక్స్‌డ్ జెట్టీల నిర్మాణాన్ని విశాఖపట్నం పోర్టు యాజమాన్యం చేపట్టింది. వీటి పనులు ప్రస్తుతం చాలా నెమ్మదిగా జరుగుతున్నాయి. పూర్తి కావడానికి ఇంకో ఆరు నెలలు పడుతుందని అంచనా.

- రూ.151 కోట్లతో తొలుత ఆధునికీకరణ పనులు
- రూ.178.51 కోట్లకు పెరిగిన బడ్జెట్
- పూర్తి కావడానికి ఆరు నెలల సమయం

కేంద్ర ప్రభుత్వం సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు పెంచడానికి దేశంలోని ఫిషింగ్ హార్బర్లను ఆధునీకరించి వసతులు సమకూర్చేందుకు నడుం కట్టింది. అందులో భాగంగా విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణకు 2022లో ప్రణాళిక సిద్ధమైంది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద రూ.151.81 కోట్లు మంజూరు చేసింది. సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు అవసరమైన వసతులతో పాటు అదనపు జెట్టీలను కూడా నిర్మించడానికి డీపీఆర్ తయారుచేశారు. ప్రస్తుతం హార్బరులో 11 జెట్టీలు ఉండగా, బోట్లు 680 లంగరేసుకొని ఉంటున్నాయి. అప్పట్లో కేవలం 400 బోట్లు ఉండగా వాటికి అనుగుణంగా 11 జెట్టీలే నిర్మించారు. ఆ తరువాత బోట్ల సంఖ్య బాగా పెరగడంతో వాటి కోసం మూడు ఫ్లోటింగ్ జెట్టీలు నిర్మిస్తామని పోర్టు యాజమాన్యం ప్రకటించింది. దీనిని మత్స్యకారులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఫ్లోటింగ్ జెట్టీ శాశ్వతంగా ఉండదని, పైగా వాటిపై చేపలను దించి, ఎత్తుకోవడానికి ఇబ్బంది అవుతుందని తెలియజేశారు. మత్స్యకార సంఘాలన్నీ ఏకమై ధర్నాలు చేయడంతో పోర్టు యాజమాన్యం ఫింగర్ జెట్టీలు (పర్మినెంట్) నిర్మించడానికి అంగీకరించింది. అయితే మూడింటికి బదులు రెండే నిర్మిస్తామని పేర్కొంది. ఆ ప్రకారం జీరో జెట్టీకి సమీపాన వాటి నిర్మాణాన్ని చేపట్టింది.

పెరిగిన వ్యయం

తొలుత కేంద్ర ప్రభుత్వం హార్బర్ ఆధునికీకరణకు రూ.151 కోట్లు మాత్రమే ... మిగతా 6వ పేజీలో

పెట్టుబడులు రూ.98,917 కోట్లు

- 2,58,089 మందికి ఉద్యోగావకాశాలు
- జిల్లాలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, డేటా సెంటర్లు, హోటళ్లు, పర్యాటక ప్రాజెక్టుల ఏర్పాటుకు భాగస్వామ్య సదస్సులో 99 ఒప్పందాలు
- ఐటీ, పర్యాటక రంగాలకు చెందినవే ఎక్కువ
- 500 నుంచి 600 ఎకరాలు సిద్ధం
- కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్

విశాఖపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి):



జిల్లాలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, డేటా సెంటర్లు, హోటళ్లు, పర్యాటక ప్రాజెక్టుల ఏర్పాటుకు భాగస్వామ్య సదస్సులో 99 ఒప్పందాలు జరిగినట్టు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ 99 ఒప్పందాలకు సంబంధించి రూ.98,917 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, వాటి వల్ల 2,58,089 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఒప్పందాలు చేసుకున్న వాటిలో ఐటీ, డేటా సెంటర్లు, పర్యాటక రంగానికి చెందిన ప్రాజెక్టులు ఎక్కువ ఉన్నాయన్నారు. ఐటీ, డేటా సెంటర్ల కోసం 500 నుంచి 600 ఎకరాల భూమి సిద్ధంగా ఉందన్నారు. వీఎంఆర్‌డీఏ మరో 1,200 ఎకరాలు సేకరిస్తోందన్నారు. ఈనెల 13వ తేదీన ఏడు ఐటీ కంపెనీలకు శంకుస్థాపన జరిగినట్టు కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు, ఐటీ కంపెనీలు త్వరితగతిన ఏర్పాటయ్యేలా జిల్లా యంత్రాంగం కార్యాచరణ అమలుచేస్తోందన్నారు. ప్రధానంగా రాష్ట్రస్థాయిలో పెట్టుబడులను ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) పర్యవేక్షిస్తోందని పేర్కొంటూ, ఆ సంస్థ సూచన మేరకు జిల్లాలో కంపెనీలకు భూములు కేటాయిస్తామన్నారు. జిల్లాలో సంబంధిత శాఖల నుంచి అనుమతులు ఇచ్చే ప్రక్రియ వేగంగా సాగేలా తాము చూస్తామన్నారు. భూముల కేటాయింపు, నీరు, విద్యుత్, మౌలిక వసతుల కల్పన వంటివి జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తోందని కలెక్టర్ తెలిపారు. మెడ్‌టెక్ జోన్ కార్యకలాపాల విస్తరణకు మరికొంత భూమి కావాలని సంబంధిత వర్గాలు కోరుతున్నాయని పేర్కొన్నారు. భీమునిపట్నం మండలం కొత్తవలసలో నేవీ అవసరాలకు 150 ఎకరాలు సేకరించే పనిలో యంత్రాంగం ఉందన్నారు.



భవనం నుంచి వస్తున్న పొగ

కమర్షియల్ కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదం

షార్ట్‌సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు

- షోరూమ్‌లో గల కార్లకు నష్టం
- సెల్లార్‌లో కారు దగ్ధం
- రూ.50 లక్షల ఆస్తి నష్టం?



దగ్ధమైన కారు

మద్దిలపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): **నగరంలోని మద్దిలపాలెం ఆటోమోటివ్ జంక్షన్ వద్ద గురువారం ఉదయం కమర్షియల్ భవనంలో అగ్నిప్రమాదం సంభవించింది. గ్రౌండ్ ఫ్లోర్‌లో లిఫ్ట్ వద్ద విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. లిఫ్ట్ వద్ద చెలరేగిన మంటలు భవనం మొత్తం వ్యాపించాయి.**

ఉదయం ఏడు గంటలకు ప్రమాదం జరగడం, అప్పటికి ఏ దుకాణం తెరుచుకోకపోవడం వల్ల ప్రాణ నష్టం కలగలేదు. మంటలు మాత్రం భారీగా ఎగిసిపడ్డాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అగ్నిమాపక శకటాలు చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేశాయి. ఎంత ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాకపోవడంతో నగరంలోని ఇతర ప్రాంతాల నుంచి మరో 14 ఫైర్ ఇంజన్లను రప్పించారు. కాగా కమర్షియల్ భవనంలో కింద రెండు ఫ్లోర్‌లలో టాటా కార్ల షోరూమ్, కార్ల ఇంటీరియర్ వర్క్స్, స్పేర్ పార్ట్స్, ఫిలిప్స్, ఇడెన్ షాపులున్నాయి. పైఅంతస్థులో ఫంక్షన్ హాలు, జిమ్ ఉన్నాయి. కింది ఫ్లోర్‌లోకి మంటలు వ్యాపించడంతో కార్ల షోరూమ్‌లో కార్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కార్ల ఇంటీరియర్ మెటీరియల్స్ పాడయ్యాయి. సెల్లార్‌లోకి మంటలు వెళ్లడంతో పార్కింగ్ చేసిన ఒక కారు 70 శాతం దగ్ధమైంది. మరో రెండు కార్లు పాక్షికంగా ... మిగతా 6వ పేజీలో

గడువులోగా మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణం



మాస్టర్ ప్లాన్ రహదారులపై చర్చిస్తున్న కమిషనర్ తేజ్ భరత్

- ఇంజనీరింగ్, ప్లానింగ్ విభాగాలకు కమిషనర్ ఆదేశం
- క్షేత్రస్థాయిలో పనులు పరిశీలన

విశాఖపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానిస్తూ నిర్మించాలని ప్రతిపాదించిన మాస్టర్‌ప్లాన్ రహదారుల నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ సూచించారు. ఆయా పనులు ఎంతవరకూ వచ్చాయో స్వయంగా తెలుసుకోవడానికి ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. మొత్తం ఏడు రహదారులను 26.72 కి.మీ. పొడవున రూ.175 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నామని చీఫ్ ఇంజనీర్ వినయకుమార్ వివరించారు. అందులో ప్రధానమైన అడవివరం-గండిగుండం, గంభీరం, గంభీరం-పరదేశిపాలెం, బోయపాలెం, కాపులుప్పాడ రహదారులను కమిషనర్ పరిశీలించారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీయూపీ శిల్ప, ఎస్ఈ మధుసూదనరావు, ఈఈ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు 10 కేంద్రాలు

- 'ఏ' గ్రేడ్ క్వింటా రూ.2,389, సాధారణ రకం రూ.2,369...
- జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్



విశాఖపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో పండిన ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లాలోని 29 రైతుసేవా కేంద్రాల పరిధిలో 10 కేంద్రాలు ఏర్పాటు చేశామని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా 'ఏ' గ్రేడ్ ధాన్యం క్వింటా రూ.2,389, సాధారణ రకం క్వింటా రూ.2,369కు కొనుగోలు చేస్తారని అన్నారు. పది ధాన్యం సేకరణ కేంద్రాలను జిల్లాలో మూడు రైస్ మిల్లులకు అనుసంధానం చేశామన్నారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు గన్నీల (40 కిలోల సామర్థ్యం)కు రూ.4.74, లేబర్ చార్జీల కింద రూ.22, రవాణా చార్జీల కోసం టన్నుకు రూ.295 చెల్లిస్తామన్నారు. రైతులు ధాన్యం అమ్మకానికి వాట్సాప్ నంబరు 73373 59375కు హాయ్ అని మెసేజ్ చేసి షెడ్యూల్ చేసుకోవాలన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాలకు సొమ్ములు జమ చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు పనిచేస్తాయన్నారు. జిల్లాలో ధాన్యం పండించే రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జేసీ కోరారు.

లైంగిక వేధింపులపై విచారణ

ఈఎన్‌టీ ఆస్పత్రికి వెళ్లిన ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ

- అధికారి వ్యవహారంపై డీఎంఈకు అందిన ఫిర్యాదులు
- రెండు రోజుల్లో నివేదిక ఇచ్చే అవకాశం




ఈఎన్‌టీ ఆస్పత్రిలో విచారణ చేసి బయటకు వస్తున్న కమిటీ సభ్యులు

విశాఖపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నతాధికారి ఒకరు మహిళా పీజీలను, సిబ్బందిని వేధిస్తున్నారని ఇటీవల 'ఆంధ్రజ్యోతి' వరుసగా ప్రచురించిన కథనాలపై ప్రభుత్వం స్పందించింది. ఆ వైద్యాధికారిపై మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (డీఎంఈ)కు కూడా ఫిర్యాదు అందడంతో కమిటీతో విచారణ చేయించి, నివేదిక ఇవ్వాలని ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఆమేరకు ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యాదేవి ఐదుగురు వైద్యాధికారులతో కమిటీని నియమించారు. అందులో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, పరిపాలనాధికారి వీవీ రమణ, జనరల్ మెడిసిన్ హెచ్‌ఓడీ సత్యప్రసాద్, జనరల్ సర్జరీ హెచ్‌ఓడీ, మైక్రోబయాలజీ హెచ్‌ఓడీ ఉన్నారు. వారంతా పెదవాల్తేరులోని ఈఎన్‌టీ ఆస్పత్రికి గురువారం ఉదయం పది గంటలకు వెళ్లి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విచారణ చేశారు. పీజీ విద్యార్థినులు, మహిళా వైద్యులు, సిబ్బందిని వేర్వేరుగా పిలిచి వేధింపులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నాళ్ల నుంచి ఇలా జరుగుతోంది?, ఏ విషయాల్లో ఇబ్బంది పెడుతున్నారు?...అనే అంశాలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో మహిళ ఒకరు ఆడియో రికార్డింగ్‌ను డీఎంఈకి పంపించారు. అది కమిటీకి అందజేయడంతో, దానిని వినిపించి, అందులో అంశాలు వాస్తవమా?, కాదా?...అని పలువురిని ప్రశ్నించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. సిబ్బందిలో కొందరు అదంతా నిజమే అని చెప్పగా, అయితే రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని కమిటీ సభ్యులు కోరగా, ఆ తరువాత తమకు మళ్లీ ఇబ్బందులు వస్తాయని, వారు వెనకడుగు వేసినట్టు సమాచారం. ఉన్నతాధికారి చరిత్ర గురించి కూడా కమిటీ ఆరా తీసింది. మహిళలు వెల్లడించిన అంశాలపై కమిటీ చర్చించి, అవసరమైతే మరోసారి ఆస్పత్రికి వెళ్లి ఇంకాస్త లోతుగా విచారణ చేయాలని కమిటీ భావిస్తున్నట్టు తెలిసింది. ఏదేమైనా రెండు రోజుల్లో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు కమిటీ నివేదిక ఇవ్వనుంది.

స్టీల్‌ప్లాంటులో మళ్లీ తెగిపోయిన కన్వేయర్ బెల్ట్

- బ్లాస్ట్‌ఫర్నేస్-3లో నిలిచిపోయిన ఉత్పత్తి?



ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంటులోని బ్లాస్ట్ ఫర్నేస్-3కు రా మెటీరియల్‌ను సరఫరా చేసే కన్వేయర్ బెల్ట్ గురువారం మళ్లీ తెగిపోయినట్టు తెలిసింది. రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంటు (ఆర్ఎంహెచ్‌పీ) నుంచి బ్లాస్ట్‌ఫర్నేస్-3 విభాగానికి మెటీరియల్‌ను సరఫరా చేసే కన్వేయర్ బెల్ట్ రెండు రోజుల క్రితం తెగిపోయింది. బెల్ట్‌కు మరమ్మతులు నిర్వహించి గురువారం నుంచి మళ్లీ మెటీరియల్‌ను సరఫరా చేయడం ప్రారంభించారు. అయితే కొద్ది సమయానికే మళ్లీ బెల్ట్ తెగిపోయిందని కార్మిక నాయకులు తెలిపారు. ఈ కారణంగా విభాగంలో మూడు రోజులపాటు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

చందనోత్సవం ఆదాయం రూ.2.99 కోట్లు



సింహాచలం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వరాహ లక్ష్మీనృసింహస్వామి నిజరూప దర్శనం (చందనోత్సవం-2025) సందర్భంగా దేవస్థానం ఖజానాకు సుమారు రూ.2.99 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఏడాది ఏప్రిల్ 30న ఉత్సవం నిర్వహించిన ... మిగతా 6వ పేజీలో

కనకమహాలక్ష్మి ఆలయంలో నేటి నుంచి మార్గశిర మాసోత్సవాలు





- ఉదయం 8.40 గంటలకు ప్రారంభం

మహారాణిపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వన్‌టౌన్‌లోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నుంచి మార్గశిర మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 8.40 గంటలకు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ హరేంధిరప్రసాద్, సీపీ శంఖబ్రతబాగ్చి ఎప్పటికప్పుడు ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

టెన్త్ పరీక్షలకు 100 రోజుల ప్రణాళిక

డిసెంబరు ఆరో తేదీ నుంచి అమలు

- వచ్చే నెల ఐదో తేదీన తల్లిదండ్రులతో సమావేశం
- నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం
- జిల్లాలో 26 వేల మంది విద్యార్థులు
- రెండు గ్రూపులుగా విభజన
- ఎస్‌సీఈఆర్‌టీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులు చదువుతున్నదీ లేనిదీ ఇళ్లకు వెళ్లి తనిఖీ చేస్తున్న డీఈవో ప్రేమ్‌కుమార్

విశాఖపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేయడానికి జిల్లా విద్యా శాఖ 100 రోజుల ప్రణాళిక అమలుచేయనున్నది. వచ్చే నెల ఆరు నుంచి మార్చి 15వ తేదీ వరకు 100 రోజులకు సంబంధించి కార్యాచరణ రూపొందించింది. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కలిపి సుమారు 26 వేల మంది పదో తరగతి చదువుతున్నారు. పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఏటా మాదిరిగా ప్రస్తుత విద్యా సంవత్సరానికి ప్రణాళిక రూపొందించారు. వచ్చే నెల ఐదో తేదీన మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించి ... మిగతా 6వ పేజీలో

సింహాద్రినాథునికి స్వర్ణ పుష్పార్చన



సింహాచలం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) :వరాహలక్ష్మీనారసింహునికి ఆర్జిత సేవల్లో భాగంగా స్వర్ణ పుష్పార్చన గురువారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తి చేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులను శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. ఆలయ పద్మ నిధి నుంచి స్వర్ణ పుష్పాలు తీసి భక్తులతో స్పృశింపజేసి బేడా మండప ప్రదక్షిణ జరిపారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం నారసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ ప్రతి నామానికి ఒక్కొక్క పసిడి సంపెంగతో పూజ చేశారు. తరువాత అదే వేదికపై నిత్య కల్యాణం నిర్వహించారు.

లక్ష్మీపురంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

భీమునిపట్నం (రూరల్), నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశాఖ ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. 250 మంది విద్యార్థులకు వైద్యులు పరీక్షలు చేసి, పది మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. అలాగే కంటి సమస్యలున్న మరికొందరికి చుక్కల మందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దంతంశెట్టి సత్యారావు, ఉపాధ్యాయులు అప్పారావు, పట్నాయక్, సాయిలక్ష్మి, శ్రీనివాసరావు, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే సమక్షంలో చర్చలు జరపాలి'

తగరపువలస, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కార్మికులకు పరిహారాలు ఇచ్చామని చెబుతున్న జూట్ యాజమాన్యం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో చర్చలకు రావాలని మిల్లు అధికారిక కార్మిక సంఘం (ఐఎన్‌టీయూసీ) అధ్యక్షుడు కేవీ నరసింహరాజు డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఆ సంఘం నాయకులతో చిట్టివలసలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాజమాన్యం ప్రకటించిన విషయమై కార్మిక సంఘాల అభిప్రాయాలు తీసుకోవాలని, ఇంకా చెల్లించవలసిన పరిహారాల గురించి చర్చలు జరపాలని కోరారు. చర్చలకు కార్మిక శాఖ అధికారులను కూడా ఆహ్వానించాలన్నారు.ఈ సమావేశంలో ఎరుసుపేట, మూలకుద్దు, చిట్టివలస, గుడివాడ, చిల్లపేట, జీరుపేట గ్రామాల నాయకుల పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

సింహాచలం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని 98వ వార్డు కార్పొరేటర్ పివి నరసింహం కాంట్రాక్టర్లను ఆదేశించారు. గుడ్ మార్నింగ్ కార్పొరేటర్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన విజినిగిరిపాలెం, గాంధీనగర్ కాలనీల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో సుమారు రూ. 39 లక్షల జీవీఎంసీ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో 98వ వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, బంటుబిల్లి వరాహ నరసింహం, మజ్జి కోటేశ్వరరావు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సింహాచలం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 98వ వార్డు పరిధిలోని సింహాద్రినగర్, పద్మావతినగర్ వద్ద ఉన్న 11 కేవీ ఫీడర్ల పరిధిలో నిర్వహణ పనుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు జోన్-3 ఈఈ బి. సింహాచలంనాయుడు తెలిపారు. గురువారం ఆయన ప్రకటన విడుదల చేశారు. సింహాద్రినగర్, బొబ్బిలివారి వీధి, దత్తసాయి నగర్, పద్మావతినగర్, మైత్రీనగర్ ప్రాంతాలకు సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

పద్మనాభం రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : బోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని శిర్లపాలెం ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు ఏఈ జగన్‌మోహన్‌రావు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతవరం, పెంట, గొల్లలపాలెం, గంధవరం, కొత్త కొవ్వాడ, పాత కొవ్వాడ, తిమ్మపురం గ్రామాలకు సరఫరా ఉండదని చెప్పారు.

వెల్లంకి హైస్కూల్‌కు మైక్రో స్కోప్ వితరణ

ఆనందపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ రూ. 19 వేల విలువైన అత్యాధునిక మైక్రో స్కోప్‌ను వితరణగా అందజేసింది. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, గవర్నర్ బాబ్జాన్ ఆల్తిప్ ఆ పాఠశాల హెచ్ఎం రమేశ్‌కు గురువారం పరికరాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ రోటరీ క్లబ్ తమ పాఠశాలను దత్తత తీసుకుని పలు సౌకర్యాలు కల్పించడం అభి నందనీయమన్నారు.

కృష్ణా కాలనీలో ఆక్రమిత షెడ్ తొలగింపు



ఆక్రమణదారులతో మాట్లాడుతున్న అధికారులు

భీమునిపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కృష్ణా కాలనీలో ప్రభుత్వ స్థలంలో వేసిన రేకుల షెడ్‌ను రెవెన్యూ అధికారులు గురువారం తొలగించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం పక్కన ఈ నిర్మాణం జరుగుతుంది. దీనిపై ఐసీడీఎస్ పీవో ఎం. శ్రీదేవి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ పైల రామారావు ఆదేశాల మేరకు ఎంఆర్ఐ కె. శ్రీదేవి సిబ్బందితో కలిసి బుధవారం షెడ్ తొలగింపు నకు ప్రయత్నించగా స్థానికులు, ఆక్రమణదారులు అడ్డుపడ్డారు. ఈనేపథ్యంలో గురువారం ఎస్ఐ గౌరి, మరో ఇద్దరు మహిళా ట్రైనీ ఎస్ఐలు, హెచ్‌సీ అప్పలరాజు, పోలీసు సిబ్బందితో కలిసి ఎంఆర్ఐ కె. శ్రీదేవి అక్కడికి చేరుకున్నారు. ఆక్రమణదారులు మళ్లీ అడ్డుకున్నారు. పోలీసులు వారిని హెచ్చరించి, జేసీబీతో షెడ్‌ను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్ఐ శ్రీదేవి మాట్లాడుతూ కుమ్మరిపాలెం సర్వే నంబరు 87 కృష్ణాకాలనీలో ఉన్న సంబంధిత స్థలం ప్రభుత్వానికి చెందుతుందని, ఏ విధమైన అనుమతి లేకుండా షెడ్ నిర్మించడం వల్ల తొలగించామని తెలిపారు.

చందనోత్సవం ఆదాయం రూ.2.99 కోట్లు

... 5వ పేజీ తరువాయి

సంగతి తెలిసిందే. అధికారుల లెక్కల ప్రకారం రూ.1,500 టికెట్లు 3,496 విక్రయం ద్వారా రూ.52,44,000, రూ.1,000 టికెట్లు 13,803 విక్రయాలు జరగ్గా రూ.1,38,03,000, రూ.300 టికెట్లు 15,495 విక్రయించగా రూ.46,48,500 వచ్చాయి. ప్రత్యక్షంగా మాత్రమే కాకుండా ఆన్‌లైన్‌లో రూ.1,000 టికెట్లు 3,999 విక్రయించగా రూ.39.99 లక్షలు, రూ.300 టికెట్లు 7,591 అమ్మకాలు జరగ్గా రూ.22,77,300 లభించింది. మొత్తం ఆన్‌లైన్‌లో, ప్రత్యక్షంగా, బ్యాంకులలో 44,385 టికెట్లు విక్రయించగా, వాటిద్వారా రూ.2,99,71,800 ఖజానాకు చేరింది.

ఆదర్శ నియోజకవర్గంగా భీమిలి

- ప్రత్యేక ప్రణాళికలు రూపకల్పన
- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు
- సాయిరాం కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సాయిరాం కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

కొమ్మాది, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : భీమిలి నియోజవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు.గురువారం ఆయన 5వ వార్డు పరిధిలోని సాయిరాం కాలనీలో రూ. 12 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ మొల్లి హేమలతతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ. 6 కోట్లు ప్రజారో గ్యానికి, మరో రూ. 6 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టనున్నట్టు చెప్పారు. మూడు రోజుల క్రితం సింహాచలంలో కోటి యాభై లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, 7వ వార్డులో రూ. 7 కోట్లతో పలు అభివృద్ధి పనులు, నాలుగో వార్డులో రూ. 3 కోట్లతోను,చంద్రంపాలెం పాఠశాలకు రూ.3.25 కోట్లతో పను లను ప్రారంభించామని చెప్పారు. ఒక్క నవంబరు నెలలోనే 5, 6, 7 వార్డుల్లో దాదాపు 25 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. 2014-19 మధ్య కాలంలో రూ. 4700 కోట్లతో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ భవనాలు, పాఠశాలల భవనాలు నిర్మించి అభివృద్ధి అంటే ఏమిటో తెలియజేశామని, మళ్లీ అదే స్ఫూర్తితో ఇప్పటివరకు వార్డుల్లో దాదాపు రూ. 150 కోట్ల విలువైన పనులను ప్రారంభించామని తెలిపారు. అనంత పద్మనాభుని దీపోత్సవం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణం చేపట్టామని, తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. త్వరలోనే అసంపూర్తిగా ఉన్న మాస్టర్ ప్లాన్ రహదారులను కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను విస్మరించకుండా అమలు చేస్తున్నారని కొనియాడారు. దేశానికి వచ్చే ప్రతి మూడు ప్రాజెక్టుల్లో ఒకటి రాష్ట్రానికి వస్తుందని, రాష్ట్రానికి వచ్చే ప్రతి మూడు ప్రాజెక్టుల్లో ఒకటి భీమిలికి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ, మన్యాల సోంబాబు, సోడిపల్లి నారాయణరావు, గాడు అప్పలనాయడు, పిళ్లా వెంకట్రావు, గరే గురునాథ్ , నక్కా శ్రీధర్, కాలనీ పెద్దలు జి. యోగేశ్వరరావు, వైకుంఠరావు, నీలయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఖోఖో జట్టుకు శిర్లపాలెం విద్యార్థుల ఎంపిక

ఆనందపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : శిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఖోఖో జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.బుధవారం అనకాపల్లి జిల్లా లంకెలపాలెంలో ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ - 14 బాల బాలికల జట్ల ఎంపికలు జరిగాయి. వీటిలో భీమిలి డివిజన్ తరఫున రేగాని శృతిక, సారిక పవిత్ర, యర్ర హారిణి, శిర్ల చైత్ర హర్షిని పాల్గొని ప్రతిభ చూపారు. అలాగే ఇటీవల ఆనందపురం హైస్కూల్‌లో జరిగిన పోటీల్లో బాలుర విభాగంలో చందక మహేశ్, బాలికల విభాగంలో బి. సుజన, కోట్ల దీక్షత, రేగాని శృతిక ఎంపికయ్యారు. వారంతా త్వరలో విజయనగరం, నెల్లూరు, తూర్పు గోదావరి జిల్లాల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నారు.





పూజలందుకున్న భైరవస్వామి, దర్శనానికి వచ్చిన భక్తులు

భైరవస్వామికి అమావాస్య పూజలు

సింహాచలం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో అటవీ మార్గంలో కొలువుదీరిన భైరవస్వామికి కార్తీక మాస బహుళ పక్ష అమావాస్య పురస్కరించుకుని భక్తులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామున ఉత్తరాంధ్ర నలుమూలలు నుంచే కాకుండా ఒడిశా నుంచి కూడా వేలాదిగా భక్తులు తరలివచ్చారు. వారంతా వరాహ పుష్కరిణిలో స్నానాలు ఆచరించి భైరవవాకకు వెళ్లి భైరవ స్వామికి అభిషేకాలు చేసి, ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే స్వామికి వడమాలలు సమర్పించి ఆలయ ఆవరణలో నువ్వుల నూనెతో దీపారాధనలు చేశారు.

హుండీ ఆదాయం రూ. 6.49 లక్షలు

పద్మనాభం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలోని అనంత పద్మనాభుని హుండీ ఆదాయం లెక్కింపు గురువారం నిర్వహించారు. ఆలయ ఈఓ రాజు ఆధ్వర్యంలో స్థానిక కుంతీమాధవస్వామి ఆలయ ఆవరణలో ఈ కార్యక్రమం చేపట్టారు. హుండీ, దర్శన టికెట్ల ద్వారా రూ. 6.49 లక్షలు ఆదాయం వచ్చింది. వీటిలో హుండీ ద్వారా రూ.4,11,660 లక్షలు, టికెట్ల విక్రయం, విరాళాల ద్వారా రూ.2,37,360 లక్షల ఆదాయం లభించింది.

పద్మనాభస్వామిని దర్శించుకున్న ప్రముఖులు

పద్మనాభం రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలోని అనంత పద్మనాభున్ని కేరళ రాష్ట్ర నికి చెందిన అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షుడు అయ్యప్పదాస్ గురువారం రాత్రి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ప్రధాన అర్చకుడు స్వాగతం పలికారు. ఆయనతో పాటు ఆ సంఘం జాతీయ కార్యదర్శి గాడు తాతినాయుడు, ఏపీ అధ్యక్షుడు సీహెచ్ శంకరాచారి, భీమిలి వీరాంజనేయస్వామి అయ్యప్ప స్వామి సేవా సంఘం అర్చకుడు మాధవ శాస్త్రి, తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

భీమునిపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 3వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కోరారు. గురువారం ఆయన నగర మేయరు పీలా శ్రీనివాస్‌ను జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. వార్డులోని రెల్లి వీధిలో సామూహిక మరుగుదొడ్లు, శ్మశాన వాటికలో మౌలిక వసతులు, ఎగువపేట, గొల్లవీధి, నేరెళ్లవలస కాలనీ, తోటవీధి, అప్పికొండ వీధుల్లో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

భీమునిపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 4వ వార్డులో పారిశుధ్య కార్మికులకు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. కె.నగరపాలెం మస్టర్ పాయింట్‌లో, కాపులుప్పాడ సచివాలయంలోను వీటిని కూటమి నాయకులు కార్మికులకు అందజేశారు. కె. నగరపాలెంలో జరిగిన కార్యక్రమంలో నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ పోతిన అప్పలరాజు, కాపులుప్పాడ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు బోర బంగారురెడ్డి, రాజేంద్రప్రసాద్, రమణ, ఎల్లాజి, సాంబ పాల్గొన్నారు.

పరిహారాల చెల్లింపునకు జూట్‌మిల్లు యాజమాన్యం సిద్ధం

- కార్మిక సంఘాలకు జాయింట్ లేబర్ కమిషనర్ లేఖ

తగరపువలస, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : చిట్టివలస జూట్ కార్మికులకు పరిహారాల చెల్లింపునకు సిద్ధంగా ఉన్నామని మిల్లు యాజమాన్యం ప్రతినిధి లలిత్ మోహన్ జిల్లా జాయింట్ లేబర్ కమిషనర్‌కు ఈనెల 17న లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా కార్మిక సంఘాలు ఎటాచ్‌మెంట్ విషయంలో నిర్ణయం తీసుకోవాలని జేసీఎల్ రామారావు కార్మిక సంఘాలకు గురువారం లేఖలు పంపించారు. ఈఏడాది జూలై 2 నుంచి 20 వరకు మిల్లు వద్ద వివిధ కౌంటర్లు ఏర్పాటు చేసి పరిహారాలు పొందాల్సిన కార్మికుల నుంచి యాజమాన్యం దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 51 మందికి పరిహారాలు చెల్లించాల్సి ఉందని నిర్ధారించారు. 31 మంది రెగ్యులర్, 18 మంది బదిలీ, ఇద్దరు అప్రంటిస్ కార్మికులు ఉన్నారు. రెగ్యులర్ కార్మికులకు రూ.28,58,154 లక్షలు, 18 మంది బదిలీ కార్మికులకు రూ 5,67,571 లక్షలు, అప్రంటీస్ కార్మికులకు రూ20,143 చెల్లించాల్సి ఉంది. కార్మికుల వివరాలు, చెల్లించాల్సిన మొత్తం వ్యయాన్ని యాజమాన్యం కార్మిక శాఖకు నివేదిక రూపంలో అందజేసింది. సంఘాల నాయకులు తమ భూములకు విధించిన ఎటాచ్‌మెంట్‌లో కనీసం ఎకరా విడుదల చేసిన మూడు నెలల్లోపు కార్మికులకు ఈ చెల్లింపులన్నీ చేస్తామని పేర్కొంది. ఈ విషయాలను లేబర్ కమిషనర్ వివరిస్తూ కార్మిక సంఘాలకు లేఖలు పంపించారు.

కార్మిక సంఘాల మౌనం

యాజమాన్యం జాయింట్ లేబర్ కమిషనర్ విడుదల చేసిన లేఖ పట్ల కార్మిక సంఘాలు నోరు మెదపడం లేదు. వారు ఇంత వరకు యాజమాన్యం సుమారు రూ 3.11 కోట్లు చెల్లించాలని చెబుతున్నారు. మారుపేరుతో పనిచేసిన కార్మికుల సమస్యపై కార్మిక శాఖ కాని, మిల్లు యాజమాన్యం కాని ఎటువంటి నిర్ణయం వెల్లడించలేదు. మిల్లు పని చేసిన సమయంలో యాజమాన్యం కొంతమంది కార్మికుల నుంచి డిపాజిట్లు సేకరించింది. వాటి విషయపై కూడా స్పష్టత లేదు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



అడవివరం శాఖా గ్రంథాలయంలో ఏఈఓ రమణమూర్తికి సత్కారం



భీమిలిలో విజేతలకు బహుమతులు అందిస్తున్న అతిథులు

భీమునిపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని, పోటీ పరీక్షల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం పలు పోటీల్లోని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియరు అడ్వకేట్ ఎంవీ పార్వతీశం, వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కనకల సన్యాసినాయుడు, భీమిలి తాలూకా ప్రభుత్వ పింఛనుదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తట్టికోట భీమారావు, కళాసాహితీ అధ్యక్షుడు వర్మ, ఎయిమ్స్ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ పోలిపల్లి నరసింగరావు, గ్రంథాలయాధికారి మహేష్ దేవ్, సీనియరు పాఠకుడు లచ్చుబుగత ఆదినారాయణ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో బహుళ ప్రయోజనాలు

సింహాచలం : పుస్తక పఠనంతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని సింహాచలం దేవస్థానం సహాయ కార్యనిర్వాహణాధికారి వీబీ రమణమూర్తి అన్నారు. అడివివరం శాఖా గ్రంథాలయాధికారి ఎస్‌వీ నరసింహం ఆధ్వర్యంలో గురువారం జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడారు. పుస్తకాలను చదవడం వల్ల మెదడు ఉత్తేజితం కావడంతో పాటు మానసిక ప్రశాంత లభిస్తుందన్నారు. ప్రతిరోజూ పుస్తకాలు చదవడానికి కొంత సమయం కేటాయించాలని సూచించారు. ఎస్ఐ శైలేంద్ర బాబు మాట్లాడుతూ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలని చెప్పారు. అనంతరం కార్మిక నేత సీహెచ్ సూర్యనారాయణ వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ఆనందపురంలో..

ఆనందపురం : ఆనందపురం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగి సాయి. ఈ సందర్భంగా సర్పంచ్ చందక లక్ష్మి మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా వస్తున్న పరిజ్ఞానం కంటే పుస్తక పఠనం ద్వారా వచ్చే పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అప్పారావు, ఎంఈవో గంగరాజు, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గంటాను సత్కరిస్తున్న రైతులు

'ఇనాం' రైతులకూ అన్నదాత సుఖీభవ

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును సత్కరించిన రైతులు

భీమునిపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని ఇనాం భూములున్న రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తోంది. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాలను వర్తింపజేశారు. ఈమేరకు బోని, ముచ్చర్ల గ్రామాల రైతులు నగరంలోని ఎంవీపీ కాలనీలో ఉన్న క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు ఎన్నో దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా నియోజకవర్గంలోని భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో బాపిరాజు తాళ్లవలస, కృష్ణాపురం, ముచ్చర్ల, పద్మనాభం, బోని, శిర్లపాలెం, నారాయణరాజుపేట గ్రామాల్లో ఇనాం భూములు ఉన్నాయి.సాంకేతిక కారణాల వల్ల రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమ కావడం లేదు. ఈ సమస్యను, రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ఎమ్మెల్యే గంటా, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లడంతో రైతులకు నగదు జమ చేశారు.

టెన్త్ పరీక్షలకు 100 రోజుల ప్రణాళిక

... 5వ పేజీ తరువాయి

పదో తరగతి ప్రణాళిక గురించి తల్లిదండ్రులకు వివరిస్తారు. విద్యార్థుల సామర్థ్యం మేరకు రెండు కేటగిరీలుగా విభజించాలని నిర్ణయించారు. ఇప్పటివరకూ నిర్వహించిన పరీక్షలలో వచ్చిన మార్కులు, తరగతి గదిలో ప్రతిభ ఆధారంగా ఏ,బీ కేటగిరీ విద్యార్థులను ఒక గ్రూపుగా, సీ,డీ కేటగిరీ విద్యార్థులను మరో గ్రూపుగా గుర్తించారు. ఏ,బీ గ్రూపునకు ఒక మోడల్, సీ,డీ గ్రూపునకు మరో మోడల్ స్టడీ మెటీరియల్ రూపొందించి అందజేయనున్నారు. స్టడీ మెటీరియల్‌ను స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్‌టీ) రూపొందించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సుమారు తొమ్మిది వేల మందికి మెటీరియల్‌ను ఉచితంగా సరఫరా చేయనున్నారు. ఇంకా జిల్లా స్థాయిలో సబ్జెక్టు టీచర్లతో ఒక ఫోరం ఏర్పాటుచేసి ప్రత్యేకించి మెటీరియల్ రూపొందించారు. కాగా 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు ఒక సబ్జెక్టుపై 20 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. అదేరోజు మూల్యాంకనం చేసి విద్యార్థులకు అందజేస్తారు. తద్వారా విద్యార్థులు ఏఏ పాఠ్యాంశాల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని, వాటిపై మరింత దృష్టి కేంద్రీకరించేలా చూస్తారు. ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం గంటపాటు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. ఇప్పటికే పలుచోట్ల విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఎలా చదువుతున్నదీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షిస్తున్నారు.

విద్యా సంవత్సరం చివర్లో తొమ్మిది విద్యార్థులకు టెన్త్ పాఠాలు

ప్రస్తుత విద్యా సంవత్సరం ముగింపు సమయంలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు టెన్త్ పాఠాలు బోధించనున్నారు. సుమారు 40 రోజులపాటు ప్రతిరోజు కొంత సమయం పదో తరగతి పాఠాలు బోధన చేయనున్నారు. ఇటువంటి విధానం ప్రైవేటు పాఠశాలల్లో చాలాకాలం క్రితం నుంచి అమలుచేస్తున్నారు. ఆ సంప్రదాయాన్ని ప్రభుత్వ బడుల్లో ఈ ఏడాది నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. దీనివల్ల 2026-27 విద్యా సంవత్సరంలో పదో తరగతికి వచ్చే విద్యార్థులకు కొంతవరకు అవగాహన ఉంటుందంటున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మూడు నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు కూడా 100 రోజుల ప్రణాళిక రూపొందించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలనే సంకల్పంగా దీనిని అమలుచేయనున్నారు.

టెన్త్‌లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం

పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికోసం 100 రోజుల ప్రణాళిక రూపొందించాం.సామర్థ్యం బట్టి విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించాం. వీరికి ప్రత్యేకించి మెటీరియల్ సిద్ధం చేశాం. ప్రతి పాఠశాలలో రెండుపూటలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తాం. రాత్రి సమయాల్లో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి చదువుతున్నారా?, లేదా అనేది పరిశీలిస్తున్నాం. ప్రతి విద్యార్థిపై ఫోకస్ పెట్టాం. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువుపై శ్రద్ధ చూపాలి.

- నిమ్మక ప్రేమ్‌కుమార్, డీఈవో

హార్బర్‌లో ఫిక్స్‌డ్ జెట్టీలు

... 5వ పేజీ తరువాయి

మంజూరు చేసింది. ఆ తరువాత పనుల ప్రారంభంలో జాప్యం, ఫ్లోటింగ్ జెట్టీలకు బదులుగా ఫింగర్ జెట్టీల నిర్మాణం చేపట్టాల్సి రావడంతో బడ్జెట్ రూ.178.51 కోట్లకు పెంచారు. అందులో కేంద్ర మత్స్య శాఖ రూ.50 కోట్లు, నౌకాయాన శాఖ రూ.50 కోట్లు, విశాఖపట్నం పోర్టు రూ.50.96 కోట్లు సమకూర్చాయి. మిగిలిన మొత్తం అంటే రూ27.55 కోట్లు పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం కింద సమీకరించారు. హార్బర్ ఆధునికీకరణ పనుల్లో ఎఫులియెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటు, అంతర్గత రహదారులు, కాలువలు, కోల్డ్ స్టోరేజీ, ప్యాకింగ్ యూనిట్, ఓవర్‌హెడ్ ట్యాంక్, ఆఫీస్ భవనం పూర్తయ్యాయి. చేపలను వేలం వేసుకునే హాళ్లు, ఫింగర్ జెట్టీలు నిర్మాణంలో ఉన్నాయి.

ఇంకో ఆరు నెలలు

ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి. వర్షాలు, తుపాన్ల కారణంగా అనుకున్న సమయానికి పనులు పూర్తికావడం లేదు. నవంబరు నెలాఖరుకే పూర్తిచేస్తామని పోర్టు యాజమాన్యం తెలిపింది. ఇప్పుడు జరుగుతున్న తీరు ప్రకారం చూస్తే ఆరు నెలలు పడుతుందని భావిస్తున్నాం.

- లక్ష్మణరావు, జాయింట్ డైరెక్టర్, మత్స్య శాఖ

కమర్షియల్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం

... 5వ పేజీ తరువాయి

దెబ్బతిన్నాయి. భవనానికి నష్టం వాటిల్లింది. ఆస్తి నష్టం సుమారు రూ.50 లక్షలు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.

స్తంభించిన ట్రాఫిక్..

జాతీయ రహదారిపై భవనం అగ్ని ప్రమాదానికి గురై మంటలు ఎగిసిపడడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మద్దిలపాలెం నుంచి హనుమంతువాక జంక్షన్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టి పరిస్థితిని చక్కదిద్దారు.

పది మందిని రక్షించిన యువకులు

మంటలు అంటుకున్న భవనం పైఅంతస్తులో ఉన్న జిమ్ ఉంది. కింద లిఫ్ట్ వద్ద చెలరేగిన మంటలు పైన ఉన్న జిమ్ వరకు వెళ్లిపోయాయి. అప్పటికే జిమ్‌లో పది మంది వర్కవుట్స్ చేస్తున్నారు. ఒక్కసారిగా మంటలు, పొగ చెలరేగడంతో అందులో చిక్కుకున్నారు. సెంటర్ చుట్టూ పొగలు కమ్మేయడంతో భయాందోళనలకు గురయ్యారు. ఆ సమయంలో జిమ్‌లో ఉన్న ఎస్.సురేశ్, వై. దినేష్ భయపడకుండా భవనం నుంచి బయటపడే ఆలోచన చేశారు. అదే సమయానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకున్నారు. జిమ్ సెంటర్‌లో ఇరుక్కున్న వారిని రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది బిల్డింగ్ వెనుక నుంచి పైకి వెళ్లారు. అప్పటికే సురేష్, దినేష్‌లు సీలింగ్ రేకులు విరగ్గొట్టి అందులో నుంచి జిమ్‌లో ఇరుక్కున్న వారిని పైకి చేరవేశారు. వాళ్లని ఫైర్ సిబ్బంది వెళ్లి కిందకు దింపడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

మాడవీధుల్లో వైభవంగా అప్పన్న తిరువీధి

సింహాచలం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాస అమావాస్య సందర్భంగా వరాహలక్ష్మీనృసింహస్వామిని సింహగిరి మాడవీధుల్లో ఊరేగించారు. గురువారం సాయంత్రం ఉత్సవమూ ర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులతో స్వర్ణాభరణాలు, పుష్పమాలికలతో శోభాయమానంగా అలంకరించి పల్లకిలో ఉంచారు. విద్వాంసుల నాదస్వరాలపనలు, పండితుల వేదమంత్రోచ్ఛారణల నడుమ మాడవీధుల్లో స్వామివారి తిరువీధి ఉత్సవం చేపట్టారు.

23వ వార్డులో రూ.86 లక్షలతో అభివృద్ధి పనులు


కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

మద్దిలపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 23వ వార్డులో గురువారం రూ.86.14 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసత్యసాయి శంకుస్థాపన చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ రూ.59.61 లక్షలతో చైతన్య నగర్, గణేష్‌నగర్‌లలో సీసీ రోడ్డు, 26.13 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్థానికంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రోడ్లు, అండర్ డ్రైనేజీ, కాలువల నిర్మాణం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కరిస్తున్నామన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులను సహాయం చేయడం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో వార్డు టీడీపీ నాయకులు గుడ్ల సత్యారెడ్డి, పురుషోత్తం, అచ్చి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

వెంకోజీపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 15వ వార్డులో పారిశుధ్య కార్మికులకు వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య ఆమె ఇంటివద్ద గురువారం యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖ నగర పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర అమోఘమన్నారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు మళ్ల రవికుమార్, ఉపాధ్యక్షుడు బోను సూరిబాబు, నాయకులు సంపంగి సురేష్, పెంటకోట ప్రకాష్, బీశెట్టి జగదీష్, నరాల సత్తిబాబు, కర్రి రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీలో..

ఎంవీపీ కాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పద్దెనిమిదో వార్డు పరిధిలోని జీవీఎంసీ పారిశుధ్య సిబ్బందికి వార్డు కార్పొరేటరు గొలగాని మంగవేణిపోలరావు గురువారం వస్త్రాలను అందచేశారు. పారిశుధ్య సిబ్బంది సేవలు నిరుపమానమైనవని, వారికి అందరూ తగిన సహాయ సహకారాలు అందచేయాలని కార్పొరేటరు పిలుపునిచ్చారు. సిబ్బంది అందరికీ చీరలు, తువ్వాళ్లు వంటివి అందించారు.

ఆరోగ్యకర వంట పద్ధతులపై 26 నుంచి సదస్సు

వెంకోజీపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రీనియర్స్ ఆఫ్ ఇండియా (ఎలీప్) ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు ఆరోగ్యకర వంట పద్ధతులను ప్రోత్సహించడం, మిల్లెట్లను ఉపయోగించి పోషక విలువలతో కూడిన రుచికర వంటకాలను తయారు చేయడంపై వర్క్‌షాప్ నిర్వహించనున్నట్టు ఎలీప్ విశాఖపట్నం అధ్యక్షురాలు కె.రమాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జీవీఎంసీ 15వ వార్డు ఎంఎంటీసీ కాలనీ డాక్టర్స్ కాలనీలోని ఎలీప్ సంస్థలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఈ వర్క్‌షాప్ కొనసాగుతుందన్నారు. ఆరోగ్యకర వంట పద్ధతులను ప్రోత్సహించడం, మిల్లెట్లను ఉపయోగించి పోషక విలువలతో కూడిన, రుచికర వంటకాలను తయారు చేయడం వంటి వాటిపై శిక్షణ, మిల్లెట్ కుకీలు, మిల్లెట్ మఫిన్లు, మిల్లెట్ పిజ్జా, మిల్లెట్ ప్యాన్‌కేక్స్, మిల్లెట్ కేక్ బేస్ వంటి వంటకాలపై వర్క్‌షాప్ ఉంటుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రమాదేవి ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబరు. 63014 41183లో సంప్రదించాలన్నారు.

కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు


పూజలందుకుంటున్న కాలభైరవస్వామి

వెంకోజీపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కొత్త వెంకోజీపాలెం శ్రీగౌరీ జ్ఞాన లింగేశ్వరాలయసముదాయంలో వేంచేసియున్న కాలభైరవ స్వామి ఆలయంలో గురువారం అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కాలభైరవ స్వామిని కొలిచారు. ఆలయ అర్చకులు భక్తుల పేరిట అర్చనలు, అభిషేకాలు జరిపి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సేవా సంఘం మాజీ అధ్యక్షుడు డాక్టర్‌బోర వెంకటరమణారెడ్డి, ఎస్.సత్యారావు, బోర యర్రాజీ రెడ్డి, అయ్యప్ప మాలదారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి.గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య(గోపాల పట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలని** : లీలామహల్, శరత్, రామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), సీతా రామయ్య (పరవాడ).
- **కాంత** : మెలోడి, శ్రీకన్య-2 (గాజువాక).
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **సంతాన ప్రాప్తిరస్తు** : కిన్నెర(మద్దిలపాలెం), శ్రీకన్య హెవెన్ (గాజువాక)
- **ది గర్ల్ ఫ్రెండ్** :శ్రీకన్యకిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 19, టమాటా 44, వంకాయలు (తెలుపు) 50, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 64, పచ్చిమిర్చి 42, కాకరకాయలు 60, బీరకాయలు 60, ఆనపకాయ 34, కాలీఫ్లవర్ 44, క్యాబేజి 28, క్యారెట్ 58, దొండకాయలు 56, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 70, బరబాటి 60, ముల్లంగి 48, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 56, దోస కాయలు 38, వెల్లుల్లి (పెద్దవి) 60, కొబ్బరికాయ (పెద్దది) 38, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 32, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 34, చిలగడ దుంపలు 38, కంద 50, దేముడుచిక్కుడు 80, గోరు చిక్కుడు 60, కూర పెండలం 36, బ్రకోలి 45, పనసపొట్టు 180, కొండ ఉసిరి 70, కరివేపాకు (కిలో) 68, కొత్తిమీర (పెద్దకట్ట) 30, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 7, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	635
విజయనగరం	639
శ్రీకాకుళం	639

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	107
లైవ్ ధర	127
విత్ స్కిన్	224
స్కిన్‌లెస్	234

అధ్వానంగా పారిశుధ్య నిర్వహణ

- 12,19 వార్డుల కాలువల్లో తీసిన పూడిక రోడ్డు పక్కనే..
- స్థానికుల అసంతృప్తి


19వ వార్డులో గెడ్డ పక్కనే పడేసిన చెత్తాచెదారం

ఎంవీపీ కాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 19వ వార్డులోని పెద్ద గెడ్డలో భారీగా చెత్తాచెదారం ఉంది. కొద్ది రోజుల క్రితం మొంథని తుఫాను నేపథ్యంలో భారీగా కొట్టుకొచ్చిన వ్యర్థాలు ఎంవీపీ కాలనీ పదకొండో సెక్టరు గాదిరాజు ప్యాలెస్ సమీపంలో ప్రధాన రహదారి కింద ఉన్న కల్వర్టు వద్ద నిలిచిపోయి ఉన్నాయి. తక్షణం ఈ చెత్తాచెదారం తొలగించాల్సి ఉంది. మళ్లీ భారీ వర్షాలు కురిస్తే సమీపంలోని సముద్రంలోకి ఈ వ్యర్థాలు వెళ్లిపోయే అవకాశం ఉంది.

అలాగే ఇక్కడ గతంలో తీసిన పూడికను పక్కనే గుట్టలుగా పోశారు. ఇప్పటికీ గుట్టలు అలాగే ఉన్నాయి. భారీ వర్షాలు పడితే ఈ గుట్టల్లోని చెత్త కూడా తిరిగి గెడ్డలోకి వెళ్లిపోయే అవకాశం ఉంది. అధికారులు తక్షణమే గెడ్డలోని పూడికను, పక్కనే ఉన్న చెత్త గుట్టలను తొలగించాల్సిన అవసరం ఉంది.

ఆరిలోవలో..

ఆరిలోవ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 12వ వార్డులో గల చినగదిలిలో కాలువల నుంచి తీసిన వ్యర్థాలను రోడ్డుపైన జీవీఎంసీ సిబ్బంది వేయడంతో ఈ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతోంది. దీనికి ఆనుకొని మాంసం దుకాణం, టీ సెంటర్ తదితర దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాలకు వస్తున్న వారంతా ఈ దుర్వాసనను భరించ లేక ముక్కులు మూసుకోవాల్సి వస్తున్నది. అలాగే అటువైపు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలువలో పూడిక ఉండడంతో మురుగు నీరు రోడ్డుపైకి చేరుతోంది. దీంతో వాహన చోదకులకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


12వ వార్డులోని కాలువలో పూడిక తీసి రోడ్డు పక్కన వేసిన దృశ్యం

గురుస్వాములకు పురస్కారాలు


గురుస్వామి ప్రేమ్‌కిరణ్‌కు సన్మానిస్తున్న ప్రచార సభ సభ్యులు

వెంకోజీపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కేరళకు చెందిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర వ్యాప్తంగా 30 మంది గురుస్వాములకు గురు పురస్కార అవార్డు ప్రధానోత్సవాలు గురువారం నిర్వహించారు. ఇందులో కొత్త వెంకోజీపాలెం గ్రామ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, గురుస్వామి పీల ప్రేమ్‌కిరణ్ జగదీశ్‌కు సంఘం కార్యాలయం వద్ద ప్రచారసభ సభ్యులు గురు పురస్కార అవార్డును ప్రదానం చేస్తూ సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రచార సభ జాతీయ అధ్యక్షుడు అయ్యప్పదాస్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ఆలయంలో అన్నదానం

సిరిపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సీబీఎం కాంపౌండ్ అమర్‌నగర్‌లో గల శ్రీఉమామహేశ్వర విజయగణపతి ఆలయంలో గురువారం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయంలోని శ్రీ సాయిబాబా వారికి పంచామృతాలతో అభిషేకం జరిపించారు. ఆలయ అర్చకులు రాంబిల్లి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో భక్తుల గోత్రనామాలతో బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు ఆలయాన్ని దర్శించుకున్నారు. వారికి బాబావారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

విద్యార్థులు హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

- డెప్యూటీ డీఈవో సోమేశ్వరరావు



విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న డెప్యూటీ డీఈవో సోమేశ్వరరావు

ఆరిలోవ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ బాలుర హోమ్‌లో ఉన్న ప్రతి విద్యార్థి వారి హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, సత్ప్రవర్తనతో మంచి పౌరులుగా ఎదగాలని విశాఖ జిల్లా డెప్యూటీ డీఈవో సోమేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. దీన్‌దయాళ్‌పురంలో గల ప్రభుత్వ బాలుర గృహంలో గురువారం బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల దృష్టి ఎప్పుడూ చదువుపైనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా వ్యసనాలు, చెడు స్నేహాల జోలికి వెళ్లవద్దన్నారు. అప్పుడే మంచి పౌరులుగా రూపుదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. మంచి వారితో మాత్రమే స్నేహం చేయాలన్నారు. చదువుతో పాటు లలిత కళలలో ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. దీనివల్ల పిల్లల్లో వికాసం పెరుగుతుందన్నారు. రాష్ట్ర చైల్డ్ రైట్స్ అవేర్‌నెస్ కన్వీనర్ గొండు సీతారాం మాట్లాడుతూ తల్లిదండ్రులు చేసిన తప్పుల వల్ల పిల్లలు ఈ హోంకు వస్తున్నారన్నారు. విద్యార్థులంతా ఉపాధ్యాయులపై గౌరవభావంగా మెలగుతూ విద్యాబుద్ధులు నేర్చుకోవాలన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆర్‌సూర్యనారాయణ. వైద్యులు డాక్టర్ పీవీ నారాయణమూర్తి, రమణారావు, హోం సూపరింటెండెంట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరయ్యను వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అభినందనలు



సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఈశ్వరయ్యను సత్కరిస్తున్న ప్రణవ్ గోపాల్

సిరిపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఈశ్వరయ్యను వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ సన్మానించారు. గురువారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఈశ్వరయ్యను మర్యాదపూర్వకంగా కలసి పూలమాల అందించి, శాలువాతో సత్కరించారు. విద్యార్థి సంఘం నాయకుడుగా సేవలు అందించి, ప్రస్తుతం సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక కావడం అభినందనీయమని ప్రణవ్ గోపాల్ ప్రశంసించారు.

శనివారం వస్తే 'ఉక్కు' కాంట్రాక్టు కార్మికుల్లో భయం

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): శనివారం వస్తే చాలు ఉక్కు కాంట్రాక్టు కార్మికులు భయపడిపోతున్నారు. ఈ మధ్యన ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు సుమారు 5వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారు. ప్రస్తుతం కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ప్రతి శనివారం నిర్వహిస్తున్నట్టు సమాచారం.

శనివారం గడిస్తే మరో వారం రోజుల పాటు తమ పనికి డోకా లేదనే పరిస్థితి ప్లాంట్‌లో కనిపిస్తోంది. ఎటువంటి ముందస్తు నోటీసులు గాని, సమాచారం గానీ ఇవ్వకుండా కాంట్రాక్టు కార్మికులను యాజమాన్యం తొలగిస్తుందని ఇంటక్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కె.వంశీకృష్ణ ఆరోపించార

అంబుజా సిమెంట్ కంపెనీ అంశాన్ని కౌన్సిల్ అజెండాలో చేర్చాలని వినతి


మేయర్ పీలాశ్రీనివాసరావుకువినతిపత్రం అందజేస్తున్న సీపీఎం కార్పొరేటర్ గంగారావు

విశాఖపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధి పెదగంట్యాడలో ఏర్పాటు చేయ తలపెట్టిన అంబుజా సిమెంట్ కంపెనీ అంశాన్ని కౌన్సిల్ అజెండాలో చేర్చాలని కోరుతూ సీపీఎం కార్పొరేటర్ బి.గంగారావు మేయర్ పీలా శ్రీనివాసరావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. జనావాసాల మధ్య 40 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటుచేస్తున్న పరిశ్రమ వల్ల ప్రజలకు, పర్యావరణానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి కాబట్టి ఏర్పాటు ప్రతిపాదనను రద్దుచేయాలనికౌన్సిల్‌లో తీర్మానం చేసేందుకు వీలుగా అజెండాలో చేర్చాలని పలుమార్లు కోరినా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని లేఖలో పేర్కొన్నారు. నగరవాసుల ఆరోగ్యం, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని కౌన్సిల్‌లో చర్చించేందుకు వీలుగా 21న జరిగే సమావేశానికి టేబుల్ అజెండాగా చేర్చాలని గంగారావు విజ్ఞప్తి చేశారు.

చోరీ కేసులో వార్డు బాయ్ నిందితుడు

ఎంవీపీ కాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం వెంకోజీపాలెంలోని మెడికవర్ ఆసుపత్రిలో ఈసీజీ తీయించుకున్న మహిళ మెడలోని గొలుసు మాయం కేసులో ఎంవీపీ పోలీసులు వార్డు బాయ్‌ను గురువారం అరెస్టు చేశారు. ద్వారకా జోన్ నేర విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.చక్రధరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

ఈ నెల 16న రుక్మిణి అనే మహిళ అనారోగ్యంతో మెడికవర్ ఆసుపత్రిలో చేరారు. ఆమెకు సహాయకురాలిగా కోడలు చిన్నయేశ్వరి ఉన్నారు. అదే రోజు రాత్రి రోగిని ఈసీజీ పరీక్ష కోసం తీసుకువెళ్లగా, పరీక్ష అనంతరం రుక్మిణి మెడలోని 28 గ్రాముల బంగారు గొలుసు మాయమైంది. పిర్యాదు అందుకున్న ఎంవీపీ పోలీసులు ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో చురుగ్గా దర్యాప్తు చేశారు. వివిధ సీసీ ఫుటేజీల పరిశీలన అనంతరం వార్డు బాయ్‌గా పనిచేస్తున్న సువ్వాన త్రినాథ్(51) గొలుసు చోరీ చేసినట్లు నిర్ధారణకు వచ్చారు. నిందితుడు పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలం జగన్నాథపురం గ్రామంలోని కనకం వీధికి చెందినవాడు. విశాఖపట్నంలోని అప్పుఘర్ దరి మువ్వల వారి వీధిలో నివాసం ఉంటున్నాడు. నిందితుడి నుంచి బంగారం రికవరీ చేసి రిమాండ్‌కు తరలించారు.

విశాఖ వేదికగా 'డ్రింక్ ఫ్రమ్ ట్యాప్' ప్రాజెక్ట్ వర్క్ షాప్

మాధవధార, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : నగరంలో కేంద్ర ప్రభుత్వ శాఖల సహకారంతో జీవీఎంసీ గురువారం నిర్వహించిన 'డ్రింక్ ఫ్రమ్ ట్యాప్' ప్రాజెక్ట్ వర్క్ షాప్‌లో భాగంగా హాజరైన పలు రాష్ట్రాల ప్రతినిధులు విశాఖ ఉత్తరంలోని మాధవధార స్కాడా 24 గంటల నీటి సరఫరా పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఇక్కడ నీటి సరఫరాలో చేపడుతున్న సాంకేతిక వినియోగాన్ని ఆసక్తిగా గమనించారు. అమృత్ 2.0 కార్యక్రమం కింద నిరంతర నీటి సరఫరా వ్యవస్థ అమలు తీరు, నిర్వహణ అంశాలను ప్రధానంగా కన్‌స్ట్రక్షన్ కంపెనీ మాధవధార కార్యాలయ ప్రతినిధులు సందర్శకులకు వివరించారు. జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్ ఆదేశాలతో చేపట్టిన వర్క్‌షాప్‌లో హాజరైన వారికి స్కాడా కార్యాలయంతో పాటు నివాసిత ప్రాంతాల్లో కొన్ని ఇళ్ల వద్ద అమలవుతున్న తాగునీటి సరఫరా, నీటి మీటర్ల అమరిక, నీటి పరిశుభ్రత అంశాల్ని ఎన్‌సీసీ ప్రతినిధులు వివరించారు.

ఘనంగా అంతర్జాతీయ పురుషుల దినోత్సవం


ఉపాధ్యాయులు, సిబ్బందిని సత్కరిస్తున్న హెచ్‌ఎం రాధాకుమారి

అక్కయ్యపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ పురుషుల దినోత్సవం నేపథ్యంలో గ్రేటర్ 26వ వార్డు ఎన్జీజీవోస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి ఆధ్వర్యంలో టీచింగ్, నాన్ టీచింగ్ పురుష సిబ్బందికి మహిళా ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి గౌరవించారు. ఉపాధ్యాయునిగానే కాకుండా ఒక తండ్రిగా, కొడుకుగా, భర్తగా, సోదరుడిగా పురుషులకు ఎన్నో అవతారాలు పోషిస్తారని హెచ్‌ఎం రాధాకుమారి అన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి ఎంఎన్‌వీ విశ్వనాథం, ఉపాధ్యాయులు కిశోర్, అప్పారావు, శ్రీనివాస్, అప్పారావు, కిరణ్‌కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే సీఐఐ సదస్సు విజయవంతం

- కలెక్టర్ హరేంధిరప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

సిరిపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా యంత్రాంగం అంతా సమష్టిగా కృషి చేయడం వల్ల భాగస్వామ్య సదస్సు విజయవంతం అయిందని విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. సీఐఐ సమ్మిట్ విజయవంతమైన నేపథ్యంలో బుధవారం రాత్రి వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాగస్వామ్య సదస్సు నిర్వహణలో బాధ్యతలు నిర్వహించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందరి కృషి వల్లే ఈ సదస్సు విజయవంతం అయిందన్నారు. పోలీసు కమిషనర్, జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ తన వెంట ఉండి, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో వెన్నుదన్నుగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగానికి తగిన మార్గదర్శకాలు జారీచేశామన్నారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎంతో శ్రమించారని, ప్రతిష్ఠాత్మకమైన సమ్మిట్ విజయవంతం అయినందుకు జిల్లా యంత్రాంగంలోని ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు.

పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ సీఐఐ సమ్మిట్ నిర్వహణలో వారి అనుభవాలను పంచుకున్నారు. అనంతరం సదస్సు విజయవంతంలో భాగస్వామ్యులైన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్, సీపీ, జేసీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు


ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రచయిత సుసర్ల సర్వేశ్వరశాస్త్రి, నరేశ్ రాజు, కె.బాబూరావు సత్యకుమార్, విద్యార్థులు

ఎంవీపీ కాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఎంవీపీ కాలనీలోని నగర శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. గ్రంథాలయాధికారి కేవీఏ ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్దెనిమిదో వార్డు కార్పొరేటరు గొలగాని మంగవేణి పాల్గొన్నారు. నగరవాసులు ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రంథాలయాలను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రముఖ రచయిత సుసర్ల సర్వేశ్వర శాస్త్రి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. తాను చిన్నతనం నుంచీ గ్రంథాలయాలను వినియోగించుకోవడం ద్వారా రచయితగా రూపుదిద్దుకున్నట్టు తెలిపారు. వైశ్యరాజు జ్యుయలర్స్ అధినేత నరేష్‌రాజు మాట్లాడుతూ సెల్‌ఫోన్ స్థానంలో పుస్తకం వినియోగించడం వల్ల జ్ఞానం పెరుగుతుందన్నారు. కేబీఆర్ అధినేత కె.బాబూరావు, సామాజిక కార్యకర్త సత్యకుమార్ తదితరులు ప్రసంగించారు. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

గ్యాస్ ప్రాజెక్టుల విస్తరణతో జీవనోపాధికి నష్టం

- బ్రెజిల్ సదస్సులో 'సమత' రవి


మాట్లాడుతున్న సమత ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రవి

సాగర్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్లోబల్ సౌత్ దేశాల్లో జరుగుతున్న భారీ గ్యాస్ ప్రాజెక్టులను నిలువరించాలని డిమాండ్ చేస్తూ బ్రెజిల్‌లో జరిగిన కాప్ 30వ క్లైమేట్‌చేంజ్ సదస్సుకు భారత్ నుంచి విశాఖపట్నంకు చెందిన సమత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మైన్స్ మినరల్ అండ్ పీపుల్స్ (ఎంఎం అండ్‌పీ) జాతీయ చైర్‌పర్సన్ రెబ్బాప్రగడ రవి పాల్గొని అంతర్జాతీయంగా పలు డిమాండ్లు ప్రవేశపెట్టినట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నవంబరు 19న భారీ గ్యాస్‌ప్రాజెక్టులను నిలువరించాలని డిమాండ్ చేస్తూ గ్లోబల్ సౌత్ దేశాలు అయిన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాల్లో వేలాదిమంది చేపడుతున్న నిరసన కార్యక్రమాల దృష్ట్యా కాప్-30 సదస్సు విశిష్టత సంతరించుకుందన్నారు. సదస్సులో భారత్‌లోని తూర్పు తీర ప్రాంత ఆదివాసీ సమాజాల తరఫున మాట్లాడినట్లు తెలిపారు. భారతలో నివసిస్తున్న ఆదివాసీ, మత్స్యకార ప్రజలు తరతరాలుగా భూమితో , సముద్రంతో ఐక్యతగా జీవిస్తున్నారని, కానీ పెరుగుతున్న గ్యాస్ విస్తరణ అక్కడ తీరప్రాంతాల ప్రజలు , మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా భూమి,గాలి,నీరు ,అడవులు, కలుషితమవుతున్నాయన్నారు. సముద్రమట్టం పెరుగుదల,వాతావరణం మార్పుల నడుమ భారత్‌లో తీరప్రాంతాల ప్రజల మనుగడ దెబ్బతింటోందని వివరించారు.భారత భవిష్యత్తును కాపాడాలంటే ఆదివాసీ భూములను ఫాసిల్ ఇంధన కంపెనీలకు తాకట్టు పెట్టడం వెంటనే ఆపాలని ఆయన పిలుపునిచ్చారు. భూమి, సముద్రాల రక్షణ కోసం ప్రజల స్వరం మరింత బలంగా మారుతోందని, దీనిపై పలు ప్రపంచ దేశాలు భారత్‌కు విశేష స్పందన తెలియజేశాయని తెలిపారు. గ్లోబల్ సౌత్‌లో అన్ని కొత్త గ్యాస్, ఎల్ఎన్జీ ప్రాజెక్టులను తక్షణం రద్దు చేయాలి, ఫాసిల్ ఇంధన సబ్సిడీలను రద్దుచేసి, 100శాతం ప్రజాకేంద్రీకృత పునర్వినియోగ శక్తికి పెట్టుబడులు మళ్లించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. కాప్-30లో గ్లోబల్ సౌత్ ప్రజలు గొంతుకలు వినిపించేలా అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోవాలని కోరుతూ డిమాండ్ చేసినట్లు రవి తెలిపారు.

శివలింగానికి రుద్రాభిషేకం



అభిషేకం చేస్తున్న భక్తులు

అక్కయ్యపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం ఆఖరి రోజైన గురువారం రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయి ధ్యాన మందిరంలో భక్తులు స్వహస్తాలతో శివలింగానికి రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే పంచామతాభిషేకం, విభూది, అన్నాభిషేకం చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, త్రిపురాన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హరిదాసుకు సత్కారం



యతిరాజు భాగవతార్‌ను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అక్కయ్యపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం సందర్భంగా 26వ వార్డు రామకృష్ణానగర్‌లోని రామలింగేశ్వరాలయంలో గురువారంమహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ప్రతిరోజూ హరికథా కాలక్షేపం చేస్తున్న హరిదాసు యతిరాజు, శివ శ్రీమన్నారాయణ భక్తి గీతాలు ఆలపిస్తున్న శ్రీనివాస్ రామకృష్ణ శర్మ, దేవస్థానం అర్చకుడు నాగశాస్త్రి మూర్తికి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముక్కా శ్రావణి, ఆలయ అభివృద్ధి దాతలు దాసరి పరశురామయ్య, ద్వారపూడి సుబ్బారెడ్డి, మేడపాటి నంద కిశోర్, ముక్కా కిశోర్, కాళ్ళ సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈపీడీసీఎల్ ఈఈ పొలాకి శ్రీనివాసరావు తెలిపారు. మధుసూదన్‌నగర్, దుర్గా కైలాస్‌నగర్, కస్తూరినగర్-1, 2, పోలీస్ క్వార్టర్స్, కైలాసపురం ప్రధాన రహదారి, ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వాల లక్ష్యం

» ఎంపీ శ్రీభరత్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్, పాల్గొన్న కార్పొరేటర్లు శ్రావణి, ఉషశ్రీ, హనోక్, జడ్పీ రాము, బీజేపీ నేత శ్యామలాదీపిక తదితరులు

అక్కయ్యపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్-2.0 గృహ ఆమోద పత్రాలను గురువారం షాదీఖానాలో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజుతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వాలు వివిధ పథకాలను ప్రవేశపెడుతున్నాయన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రూ.2.5 లక్షలు దశల వారీగా అందించనున్నట్టు చెప్పారు. కేంద్రం లక్షన్నర రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తుందన్నారు. లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో 26వ వార్డు కార్పొరేటర్ ముక్కా శ్రావణి, కార్పొరేటర్లు పెద్దిశెట్టి ఉషశ్రీ, కంపా హనోక్, నాయకులు శ్యామల దీపిక, బొడ్డేటి మోహన్, ఈతలపాక సుజాత, రఘునాథ్, జోనల్ కమిషనర్ రాము తదితరులు పాల్గొన్నారు.

మూన్నాళ్ల ముచ్చటగానే లంగ్స్

యథావిధిగా చిరు వ్యాపారాలతో నిండిపోతున్న రోడ్లు



రైతు బజార్ వద్ద తోపుడు బండ్లతో నిండిన రోడ్డు

కంచరపాలెం,నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఆక్రమణకు గురైన ఫుట్‌పాత్‌లు, రోడ్లుకు పూర్వవైభవం తీసుకొచ్చి సుందర నగరంగా మార్చాలనే ఉద్దేశంతో జీవీఎంసీ కమిషనర్ చేపట్టిన ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమం మూణ్ణాళ్ల ముచ్చటగానే నిలిపోయింది. ఒకటి రెండు రోజులు జీవీఎంసీ అధికారులు, సిబ్బంది హడావుడి చేసి కొన్ని చోట్ల ఆక్రమణలను తొలగించారు. దీంతో తొలగించిన ప్రాంతాల్లో రోడ్లు, నడక మార్గాలు చాలా విశాలంగా ట్రాఫిక్ రహితంగా చూడముచ్చటగా కనిపించాయి. అయితే ఆ సౌకర్యం శాశ్వతంగా ఉంటుందనుకున్న నగరవాసుల సంతోషం కలగానే మిలిలింది. వర్తకులు, రాజకీయ ప్రతినిధుల నుంచి అధికారులకు తీవ్ర ఒత్తిడిలు రావడమో లేదా మరే ఇతర కారణం వల్లనో ఆక్రమణల తొలగింపు ప్రక్రియను నిలిపేశారు. ఫలితంగా మరుసటి రోజు నుంచే రోడ్లు, నడక మార్గాలు తోపుడు బండ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, చిరు వర్తకులతో నిండిపోయాయి. దీంతో పాదచారులు, వాహనదారులు సమస్యలు యధావిధిగానే మిగిలిపోయాయి. కంచరపాలెం మెట్టు నుంచి ఊర్వశి జంక్షన్ వరకు ఈ పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. రైతుబజార్ దగ్గర అయితే కొనుగోలుదారులు బజార్‌లోకి వెళ్లలేని పరిస్థితి. ఈ మార్గంలో ఉదయం. సాయంకాలం వాహనదారులు పడుతున్న అవస్థలు ఎవరికీ పట్టకపోవడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జీవీఎంసీ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి వాహన రాకపోకలకు సజావు వాతావరణం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

జాతీయ స్థాయిలో శ్రీకృష్ణావిద్యామందిర్ విద్యార్థుల ప్రతిభ



బహుమతులు గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

సీతంపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) :ద్వారకానగర్‌లో గల శ్రీకృష్ణవిద్యామందిర్ విద్యార్థులుజాతీయ స్థాయిలో సంస్కృతీ మహోత్సవ్, గణితం, విజ్ఞాన మేళాలో పలువురు విద్యార్థులు బహుమతులు సాధించారు. దక్షిణ మధ్య క్షేత్రంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ఉన్న విద్యార్థులు ఓవరాల్ చాంపియన్ షిప్‌ను గణిత, విజ్ఞాన మేళాలో కైవసం చేసుకున్నారు. విద్యార్థులు సాధించిన ఘన విజమానికి పాఠశాల యాజమాన్యం, పాఠశాల ప్రభారీ డాక్టర్ అంజుని ప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారావు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను, బహుమతులను అందజేశారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నర్మద, ఉప ప్రధానాచార్యులు వి.నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

బీవీకే కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు



సమావేశంలో మాట్లాడుతున్న బీవీకే కళాశాల డైరెక్టర్ పూసపాటి వేంకటపతి రాజు

సీతంపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ద్వారకానగర్‌లో గల బీవీకే కళాశాలలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల డైరెక్టర్ పూసపాటి వేంకటపతి రాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు మానవ జీవిత వికాసానికి మార్గదర్శకాలని, పుస్తకం మస్తకాన్ని మార్చే సాధనమన్నారు.

గ్రంథాలయాలు, గ్రంథాల ప్రాధాన్యాన్ని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రత్నశేఖర్ మాట్లాడుతూ మనిషి ఎదుగుదలలో పుస్తక పఠనం మేలు చేస్తుందన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ ఉమ్మడి మహేష్, జూనియర్ కళాశాల లైబ్రేరియన్ గన్న ప్రసాద్ నాయుడు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



కార్మికులకు వస్త్రాలు అందజేస్తున్న కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి

సీతమ్మధార, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : గత నాలుగేళ్ళుగా ఎదురుచూస్తున్న జీవీఎంసీ కార్మికులకు ఎట్టుకేలకు వస్త్రాలను పంపిణీ చేశారు. గ్రేటర్ విశాఖ 24వ వార్డులో ఇంచార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వస్త్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి విచ్చేసి కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. నాలుగేళ్ళుగా ఎదురుచూస్తున్న కార్మికులకు మహిళలకు మూడు చీరలు, మూడు టవల్స్‌ను, మగవారికి మూడు యూనిఫాం దుస్తులు, మూడు టవల్స్ చొప్పున అందజేశారు. కార్యక్రమంలో శానిటరీ సెక్రటర్లు సత్యనరాయణ, లక్ష్మి, కోట రమణ, బాచీ, సారాన్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే గ్రేటర్ 26, 27, 43 వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు గురువారం పంపిణీ చేశారు. ఆయా వార్డుల్లోని కార్పొరేటర్లు ముక్కా శ్రావణి, టీడీపీ అధ్యక్షుడు ముక్కా కిశోర్‌కుమార్, గొలగాని వీరారావు బుజ్జి, 43వ వార్డు టీడీపీ, బీజేపీ అధ్యక్షులు బొడ్డేటి మోహన్, ఎన్.రఘునాథ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పారావు కార్మికులకు వస్త్రాలు అందించారు. కార్యక్రమంలో 27వ వార్డు టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, శానిటరీ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సచివాలయం కార్యదర్శులు వాసు, లక్ష్మణ్, విహారిక పాల్గొన్నారు.



వస్త్రాలు అందిస్తున్న కార్పొరేటర్ వీరారావు బుజ్జి

చందనోత్సవం ఆదాయం రూ.2.99 కోట్లు

... 5వ పేజీ తరువాయి

సంగతి తెలిసిందే. అధికారుల లెక్కల ప్రకారం రూ.1,500 టికెట్లు 3,496 విక్రయం ద్వారా రూ.52,44,000, రూ.1,000 టికెట్లు 13,803 విక్రయాలు జరగ్గా రూ.1,38,03,000, రూ.300 టికెట్లు 15,495 విక్రయించగా రూ.46,48,500 వచ్చాయి. ప్రత్యక్షంగా మాత్రమే కాకుండా ఆన్‌లైన్‌లో రూ.1,000 టికెట్లు 3,999 విక్రయించగా రూ.39.99 లక్షలు, రూ.300 టికెట్లు 7,591 అమ్మకాలు జరగ్గా రూ.22,77,300 లభించింది. మొత్తం ఆన్‌లైన్‌లో, ప్రత్యక్షంగా, బ్యాంకులలో 44,385 టికెట్లు విక్రయించగా, వాటిద్వారా రూ.2,99,71,800 ఖజానాకు చేరింది.

హార్బర్‌లో ఫిక్స్‌డ్ జెట్టీలు

... 5వ పేజీ తరువాయి

మంజూరు చేసింది. ఆ తరువాత పనుల ప్రారంభంలో జాప్యం, ఫ్లోటింగ్ జెట్టీలకు బదులుగా ఫింగర్ జెట్టీల నిర్మాణం చేపట్టాల్సి రావడంతో బడ్జెట్ రూ.178.51 కోట్లకు పెంచారు. అందులో కేంద్ర మత్స్య శాఖ రూ.50 కోట్లు, నౌకాయాన శాఖ రూ.50 కోట్లు, విశాఖపట్నం పోర్టు రూ.50.96 కోట్లు సమకూర్చాయి. మిగిలిన మొత్తం అంటే రూ.27.55 కోట్లు పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం కింద సమీకరించారు. హార్బర్ ఆధునికీకరణ పనుల్లో ఎఫులియెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటు, అంతర్గత రహదారులు, కాలువలు, కోల్డ్ స్టోరేజీ, ప్యాకింగ్ యూనిట్, ఓవర్‌హెడ్ ట్యాంక్, ఆఫీస్ భవనం పూర్తయ్యాయి. చేపలను వేలం వేసుకునే హాళ్లు, ఫింగర్ జెట్టీలు నిర్మాణంలో ఉన్నాయి.

ఇంకో ఆరు నెలలు

- లక్ష్మణరావు, జాయింట్ డైరెక్టర్, మత్స్య శాఖ

ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు కాసింత నెమ్మదిగా జరుగుతున్నాయి. వర్షాలు, తుఫాన్ల కారణంగా అనుకున్న సమయానికి పనులు పూర్తికావడం లేదు. నవంబరు నెలాఖరుకే పూర్తిచేస్తామని పోర్టు యాజమాన్యం తెలిపింది. అయితే ఇప్పుడు జరుగుతున్న తీరు ప్రకారం చూస్తే ఇంకో ఆరు నెలలు పడుతుందని భావిస్తున్నాం.

కమర్షియల్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం

... 5వ పేజీ తరువాయి

దెబ్బతిన్నాయి. భవనానికి నష్టం వాటిల్లింది. ఆస్తి నష్టం సుమారు రూ.50 లక్షలు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.

స్తంభించిన ట్రాఫిక్..

జాతీయ రహదారిపై భవనం అగ్ని ప్రమాదానికి గురై మంటలు ఎగిసిపడడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మద్దిలపాలెం నుంచి హనుమంతువాక జంక్షన్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టి పరిస్థితిని చక్కదిద్దారు.

పది మందిని రక్షించిన యువకులు

మంటలు అంటుకున్న భవనం పైఅంతస్థులో ఉన్న జిమ్ ఉంది. కింద లిఫ్ట్ వద్ద చెలరేగిన మంటలు పైన ఉన్న జిమ్ వరకు వెళ్లిపోయాయి. అప్పటికే జిమ్‌లో పది మంది వర్కవుట్స్ చేస్తున్నారు. ఒక్కసారిగా మంటలు, పొగ చెలరేగడంతో అందులో చిక్కుకున్నారు. సెంటర్ చుట్టూ పొగలు కమ్మేయడంతో భయాందోళనలకు గురయ్యారు. ఆ సమయంలో జిమ్‌లో ఉన్న ఎస్.సురేశ్, వై.దినేష్‌లు భయపడకుండా భవనం నుంచి బయటపడే ఆలోచన చేశారు. అదే సమయానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకున్నారు. జిమ్ సెంటర్‌లో ఇరుక్కున్న వారిని రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది బిల్డింగ్ వెనుక నుంచి పైకి వెళ్లారు. అప్పటికే సురేష్, దినేష్‌లు సీలింగ్ రేకులు విరగ్గొట్టి అందులో నుంచి జిమ్‌లో ఇరుక్కున్న వారిని పైకి చేరవేశారు. వాళ్లని ఫైర్ సిబ్బంది వెళ్లి కిందకు దింపడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

టెన్త్ పరీక్షలకు 100 రోజుల ప్రణాళిక

... 5వ పేజీ తరువాయి

పదో తరగతి ప్రణాళిక గురించి తల్లిదండ్రులకు వివరిస్తారు.

విద్యార్థుల సామర్థ్యం మేరకు రెండు కేటగిరీలుగా విభజించాలని నిర్ణయించారు. ఇప్పటివరకూ నిర్వహించిన పరీక్షలలో వచ్చిన మార్కులు, తరగతి గదిలో ప్రతిభ ఆధారంగా ఏ,బీ కేటగిరీ విద్యార్థులను ఒక గ్రూపుగా, సీ,డీ కేటగిరీ విద్యార్థులను మరో గ్రూపుగా గుర్తించారు. ఏ,బీ గ్రూపునకు ఒక మోడల్, సీ,డీ గ్రూపునకు మరో మోడల్ స్టడీ మెటీరియల్ రూపొందించి అందజేయనున్నారు. స్టడీ మెటీరియల్‌ను స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్‌టీ) రూపొందించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సుమారు తొమ్మిది వేల మందికి మెటీరియల్‌ను ఉచితంగా సరఫరా చేయనున్నారు. ఇంకా జిల్లా స్థాయిలో సబ్జెక్టు టీచర్లతో ఒక ఫోరం ఏర్పాటుచేసి ప్రత్యేకించి మెటీరియల్ రూపొందించారు. కాగా 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు ఒక సబ్జెక్టుపై 20 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. అదేరోజు మూల్యాంకనం చేసి విద్యార్థులకు అందజేస్తారు. తద్వారా విద్యార్థులు ఏఏ పాఠ్యాంశాల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని, వాటిపై మరింత దృష్టి కేంద్రీకరించేలా చూస్తారు. ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం గంటపాటు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. ఇప్పటికే పలుచోట్ల విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఎలా చదువుతున్నదీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షిస్తున్నారు.

విద్యా సంవత్సరం చివర్లో తొమ్మిది విద్యార్థులకు టెన్త్ పాఠాలు

ప్రస్తుత విద్యా సంవత్సరం ముగింపు సమయంలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు టెన్త్ పాఠాలు బోధించనున్నారు. సుమారు 40 రోజులపాటు ప్రతిరోజు కొంత సమయం పదో తరగతి పాఠాలు బోధన చేయనున్నారు. ఇటువంటి విధానం ప్రైవేటు పాఠశాలల్లో చాలాకాలం క్రితం నుంచి అమలుచేస్తున్నారు. ఆ సంప్రదాయాన్ని ప్రభుత్వ బడుల్లో ఈ ఏడాది నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. దీనివల్ల 2026-27 విద్యా సంవత్సరంలో పదో తరగతికి వచ్చే విద్యార్థులకు కొంతవరకు అవగాహన ఉంటుందంటున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మూడు నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు కూడా 100 రోజుల ప్రణాళిక రూపొందించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలనే సంకల్పంగా దీనిని అమలుచేయనున్నారు.

టెన్త్‌లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం

- నిమ్మక ప్రేమ్‌కుమార్, డీఈవో

పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికోసం 100 రోజుల ప్రణాళిక రూపొందించాం.సామర్థ్యం బట్టి విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించాం. వీరికి ప్రత్యేకించి మెటీరియల్ సిద్ధం చేశాం. ప్రతి పాఠశాలలో రెండుపూటలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తాం. రాత్రి సమయాల్లో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి చదువుతున్నారా?, లేదా అనేది పరిశీలిస్తున్నాం. ప్రతి విద్యార్థిపై ఫోకస్ పెట్టాం. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువుపై శ్రద్ధ చూపాలి.

26న సుబ్రహ్మణ్య షష్టి

డాబాగార్డెన్స్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : డాబా గార్డెన్స్‌లోని శివరామకృష్ణ దేవాలయంలో ఈనెల 26న సుబ్రహ్మణ్య షష్టి పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో సురేశ్‌బాబా తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అర్చకుడు బులుసు సాయి కృష్ణశర్మ ఆధ్వర్యంలో ఆ రోజు సాయంత్రం 6 గంటలకు స్వామివారి కల్యాణం జరుగుతుందన్నారు. కల్యాణంలో పాల్గొనే భక్తులు ముందుగా దేవస్థానం నిర్ణయించిన రుసుం చెల్లించి, పాల్గొనాలని కోరారు.

దుస్తులు పంపిణీ

అల్లిపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ప్రజా ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల సేవలు కీలకమని 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. గురువారం ఆయన వార్డులోని జోనల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు అందజేత

డాబాగార్డెన్స్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 31వ వార్డు పరిధిలోని కాస్లిక్ కాంప్లెక్స్ దగ్గర నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి వార్డు టీడీపీ అధ్యక్షుడు బత్తిన నవీన్‌కుమార్ గురువారం నిత్యావసర సరకులు అందజేశారు. ఆ కుటుంబానికి చెందిన చాను భర్త ఖాదర్‌వల్లి ఇటీవల మృతి చెందడంతో నవీన్ బాధితులను పరామర్శించి, సరకులు అందించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

మహారాణిపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : సూర్యాబాగ్‌లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరుగుతున్న 58వ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. ముగింపు వేడుకల్లో వారం రోజుల పాటు పాఠకులకు, విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. కుమార్‌రాజు, పాలకవర్గం సభ్యులు చిన్ని కృష్ణ, తిరుమల కుమారి, కేవీ నరసింహులు, కె. సోమశేఖర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎరుకుమాంబ ఆలయ హుండీ లెక్కింపు

అక్కయ్యపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : దొండపర్తిలో వేంచేసియున్న ఎరుకుమాంబ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ.3,89,639లు వచ్చిందని ఆలయ ఈవో డీవీఎస్ సురేశ్‌బాబా తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 2 నుంచి గురువారం వరకు 78 రోజులకు వచ్చిన ఆదాయం ఇది అని పేర్కొన్నారు. గోపాలపట్నంకు చెందిన శ్రీహరి సేవా సంఘం సభ్యులు హుండీని లెక్కించినట్టు తెలిపారు.

ఉన్నత విలువలు అలవర్చుకోవాలి : ఎంపీ శ్రీభరత్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్

డాబాగార్డెన్స్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చునని ఎంపీ ఎం. శ్రీభరత్ అన్నారు. గురువారం ఆయన విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిభ ఉన్నవారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విద్యా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పెంచుకుంటూ వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని చెప్పారు. అనంతరం బోధనా పద్ధతులు, కొత్త కోర్సుల ఆమోదం, ఇంటర్న్‌షిప్ తదితర అంశాలపై విద్యార్థినులతో చర్చించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. మంజుల అధ్యక్షత వహించగా వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, అధ్యాపకులు అనూష, శరణ్య, కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వం లక్ష్యం

- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



హైస్కూల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

డాబాగార్డెన్స్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వం లక్ష్యమని దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు.గురువారం ఆయన 31వ వార్డులోని డాబాగార్డెన్స్ రోడ్డులో జీవీఎంసీ ఆర్‌బీఎంయూపీ ఉన్నత పాఠశాలను ప్రారంభించారు. అలాగే పొట్టిశ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దానికి పైగా ఈ పాఠశాల కేవలం 8వ తరగతి వరకే ఉండేదని, పాఠశాల ఉన్నతి గురించి పూర్వ ప్రధానోపాధ్యాయుడు హనుమంతు ప్రభాకర్ తనకు పలుమార్లు విన్నవించారని చెప్పారు. ఆయనతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికుల కోరిక మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాఠశాలను అప్‌గ్రేడ్ చేశామని చెప్పారు. ఇందులో డీఈఓ ప్రేమ్‌కుమార్ కృషి కూడా ఉందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు.

సెబాస్టియన్ కాలనీలో ఎన్ఎస్ఎస్ శిబిరం



కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

జ్ఞానాపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం ప్రాంతంలోని సెబాస్టియన్ కాలనీలో సెయింట్ జోసెఫ్ కళాశాల విద్యార్థులు గురువారం నుంచి ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని వార్డు కార్పొరేటర్ కొడిగుడ్ల పూర్ణిమా శ్రీధర్ ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ అధికారిణి కె. మాణిక్య కుమారి నేతృత్వంలో 50 మంది వలంటీర్లు వారం రోజుల పాటు కాలనీలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు. కాగా ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు కొడిగుడ్ల శ్రీధర్ క్యాన్సర్ రోగికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు.

పీఎఫ్ కార్యాలయంలో మరింత మెరుగైన సేవలు

మురళీనగర్,నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) ; విశాఖ ప్రాంతీయ భవిష్యనిధి (ఈపీఎఫ్) కార్యాలయంలో మరింత వేగవంతమైన, స్నేహ పూర్వక సేవల్ని విస్తరిస్తామని ఈపీఎఫ్ ఉద్యోగుల సంఘం విశాఖ రీజినల్ కార్యాలయ ఉపాధ్యక్షుడు పి. శ్రీనివాసవర్మ అన్నారు. ఈపీఎఫ్ మెంబర్ సెటిల్‌మెంట్ క్లెయిమ్స్ నుంచి నిధి ఆప్ కే నికట్‌లో వచ్చే గ్రీవెన్స్ వినతులను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. గురువారం విశాఖ ఉప ప్రాంతీయ పిఎఫ్ కార్యాలయ ఉద్యోగుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఎఫ్ ఆర్గనైజేషన్‌ను మరింత బలోపేతం చేసేందుకు ఉద్యోగుల సంఘం నుంచి కృషి చేస్తామన్నారు. అనంతరం విశాఖ రీజినల్ పీఎఫ్ కార్యాలయ పరిధిలోని 3 జిల్లాలకు ఉద్యోగుల సంఘం కొత్త కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. యూనిట్ ఉపాధ్యక్షుడిగా పి. శ్రీనివాసవర్మ, కార్యదర్శిగా డి. జగదీశ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి. శివకుమార్, కోశాధికారిగా వై. ధర్మేంద్రను ఎన్నుకున్నారు. వీరితో పాటు ముగ్గురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లను ఎన్నుకున్నారు. ఈ విధంగా రాష్ట్రంలోని నాలుగు పీఎఫ్ కార్యాలయాల పరిధిలోని ఉద్యోగుల సంఘాల ప్రతినిధులంతా కలసి రాష్ట్ర అధ్యక్షుడ్ని ఎన్నుకుంటారని యూనియన్ సభ్యులు తెలిపారు.

23వ వార్డులో రూ.86 లక్షలతో అభివృద్ధి పనులు



కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

మద్దిలపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 23వ వార్డులో గురువారం రూ.86.14 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసత్యసాయి శంకుస్థాపన చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ రూ.59.61 లక్షలతో చైతన్య నగర్, గణేష్‌నగర్‌లలో సీసీ రోడ్డు, 26.13 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్థానికంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రోడ్లు, అండర్ డ్రైనేజీ, కాలువల నిర్మాణం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కరిస్తున్నామన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులను సహాయం చేయడం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో వార్డు టీడీపీ నాయకులు గుడ్ల సత్యారెడ్డి, పురుషోత్తం, అచ్చి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

వెంకోజీపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 15వ వార్డులో పారిశుధ్య కార్మికులకు వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య ఆమె ఇంటివద్ద గురువారం యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖ నగర పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర అమోఘమన్నారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు మళ్ల రవికుమార్, ఉపాధ్యక్షుడు బోను సూరిబాబు, నాయకులు సంపంగి సురేష్, పెంటకోట ప్రకాష్, బీశెట్టి జగదీష్, నరాల సత్తిబాబు, కర్రి రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంవీపీ కాలనీలో..

ఎంవీపీ కాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పద్దెనిమిదో వార్డు పరిధిలోని జీవీఎంసీ పారిశుధ్య సిబ్బందికి వార్డు కార్పొరేటరు గొలగాని మంగవేణిపోలరావు గురువారం వస్త్రాలను అందచేశారు. పారిశుధ్య సిబ్బంది సేవలు నిరుపమానమైనవని, వారికి అందరూ తగిన సహాయ సహకారాలు అందచేయాలని కార్పొరేటరు పిలుపునిచ్చారు. సిబ్బంది అందరికీ చీరలు, తువ్వాళ్లు వంటివి అందించారు.

ఆరోగ్యకర వంట పద్ధతులపై 26 నుంచి సదస్సు

వెంకోజీపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రీనియర్స్ ఆఫ్ ఇండియా (ఎలీప్) ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు ఆరోగ్యకర వంట పద్ధతులను ప్రోత్సహించడం, మిల్లెట్లను ఉపయోగించి పోషక విలువలతో కూడిన రుచికర వంటకాలను తయారు చేయడంపై వర్క్‌షాప్ నిర్వహించనున్నట్టు ఎలీప్ విశాఖపట్నం అధ్యక్షురాలు కె.రమాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జీవీఎంసీ 15వ వార్డు ఎంఎంటీసీ కాలనీ డాక్టర్స్ కాలనీలోని ఎలీప్ సంస్థలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఈ వర్క్‌షాప్ కొనసాగుతుందన్నారు. ఆరోగ్యకర వంట పద్ధతులను ప్రోత్సహించడం, మిల్లెట్లను ఉపయోగించి పోషక విలువలతో కూడిన, రుచికర వంటకాలను తయారు చేయడం వంటి వాటిపై శిక్షణ, మిల్లెట్ కుకీలు, మిల్లెట్ మఫిన్లు, మిల్లెట్ పిజ్జా, మిల్లెట్ ప్యాన్‌కేక్స్, మిల్లెట్ కేక్ బేస్ వంటి వంటకాలపై వర్క్‌షాప్ ఉంటుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రమాదేవి ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబరు. 63014 41183లో సంప్రదించాలన్నారు.

కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న కాలభైరవస్వామి

వెంకోజీపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కొత్త వెంకోజీపాలెం శ్రీగౌరీ జ్ఞాన లింగేశ్వరాలయసముదాయంలో వేంచేసియున్న కాలభైరవ స్వామి ఆలయంలో గురువారం అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కాలభైరవ స్వామిని కొలిచారు. ఆలయ అర్చకులు భక్తుల పేరిట అర్చనలు, అభిషేకాలు జరిపి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సేవా సంఘం మాజీ అధ్యక్షుడు డాక్టర్‌బోర వెంకటరమణారెడ్డి, ఎస్.సత్యారావు, బోర యర్రాజీ రెడ్డి, అయ్యప్ప మాలదారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ప్రైమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి.గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య(గోపాల పట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలని** : లీలామహల్, శరత్, రామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), సీతా రామయ్య (పరవాడ),
- **కాంత** : మెలోడి, శ్రీకన్య-2 (గాజువాక),
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **సంతాన ప్రాప్తిరస్తు** : కిన్నెర(మద్దిలపాలెం), శ్రీకన్య హెవెన్ (గాజువాక)
- **ది గర్ల్ ఫ్రెండ్** :శ్రీకన్యకిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 19, టమాటా 44, వంకాయలు (తెలుపు) 50, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 64, పచ్చిమిర్చి 42, కాకరకాయలు 60, బీరకాయలు 60, ఆనపకాయ 34, కాలీఫ్లవర్ 44, క్యాబేజి 28, క్యారెట్ 58, దొండకాయలు 56, బంగాళ దుంపలు 19, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 70, బరబాటి 60, ముల్లంగి 48, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 56, దోస కాయలు 38, వెల్లుల్లి (పెద్దవి) 60, కొబ్బరికాయ (పెద్దది) 38, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 32, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 34, చిలగడ దుంపలు 38, కంద 50, దేముడుచిక్కుడు 80, గోరు చిక్కుడు 60, కూర పెండలం 36, బ్రకోలి 45, పనసపొట్టు 180, కొండ ఉసిరి 70, కరివేపాకు (కిలో) 68, కొత్తిమీర (పెద్దకట్ట) 30, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 7, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	635
విజయనగరం	639
శ్రీకాకుళం	639

చికెన్ ధరలు	
బ్రాయిలర్	
రైతు ధర	107
లైవ్ ధర	127
విత్ స్కిన్	224
స్కిన్‌లెస్	234

అధ్వానంగా పారిశుధ్య నిర్వహణ

» 12,19 వార్డుల కాలువల్లో తీసిన పూడిక రోడ్డు పక్కనే.. » స్థానికుల అసంతృప్తి



19వ వార్డులో గెడ్డ పక్కనే పడేసిన చెత్తాచెదారం

ఎంవీపీ కాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 19వ వార్డులోని పెద్ద గెడ్డలో భారీగా చెత్తాచెదారం ఉంది. కొద్ది రోజుల క్రితం మొంథని తుపాను నేపథ్యంలో భారీగా కొట్టుకొచ్చిన వ్యర్థాలు ఎంవీపీ కాలనీ పదకొండో సెక్టరు గాదిరాజు ప్యాలెస్ సమీపంలో ప్రధాన రహదారి కింద ఉన్న కల్వర్టు వద్ద నిలిచిపోయి ఉన్నాయి. తక్షణం ఈ చెత్తాచెదారం తొలగించాల్సి ఉంది. మళ్లీ భారీ వర్షాలు కురిస్తే సమీపంలోని సముద్రంలోకి ఈ వ్యర్థాలు వెళ్లిపోయే అవకాశం ఉంది.

అలాగే ఇక్కడ గతంలో తీసిన పూడికను పక్కనే గుట్టలుగా పోశారు. ఇప్పటికీ గుట్టలు అలాగే ఉన్నాయి. భారీ వర్షాలు పడితే ఈ గుట్టల్లోని చెత్త కూడా తిరిగి గెడ్డలోకి వెళ్లిపోయే అవకాశం ఉంది. అధికారులు తక్షణమే గెడ్డలోని పూడికను, పక్కనే ఉన్న చెత్త గుట్టలను తొలగించాల్సిన అవసరం ఉంది.

ఆరిలోవలో..

ఆరిలోవ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 12వ వార్డులో గల చినగదిలిలో కాలువల నుంచి తీసిన వ్యర్థాలను రోడ్డుపైన జీవీఎంసీ సిబ్బంది వేయడంతో ఈ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతోంది. దీనికి ఆనుకొని మాంసం దుకానం, టీ సెంటర్ తదితర దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాలకు వస్తున్న వారంతా ఈ దుర్వాసనను భరించ లేక ముక్కులు మూసుకోవాల్సి వస్తున్నది. అలాగే అటువైపు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలువలో పూడిక ఉండడంతో మురుగు నీరు రోడ్డుపైకి చేరుతోంది. దీంతో వాహన చోదకులకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



12వ వార్డులోని కాలువలో పూడిక తీసి రోడ్డు పక్కన వేసిన దృశ్యం

గురుస్వాములకు పురస్కారాలు



గురుస్వామి ప్రేమ్‌కిరణ్‌కు సన్మానిస్తున్న ప్రచార సభ సభ్యులు

వెంకోజీపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కేరళకు చెందిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర వ్యాప్తంగా 30 మంది గురుస్వాములకు గురు పురస్కార అవార్డు ప్రధానోత్సవాలు గురువారం నిర్వహించారు. ఇందులో కొత్త వెంకోజీపాలెం గ్రామ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, గురుస్వామి పీల ప్రేమ్‌కిరణ్ జగదీశ్‌కు సంఘం కార్యాలయం వద్ద ప్రచారసభ సభ్యులు గురు పురస్కార అవార్డును ప్రదానం చేస్తూ సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రచార సభ జాతీయ అధ్యక్షుడు అయ్యప్పదాస్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ఆలయంలో అన్నదానం

సిరిపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సీబీఎం కాంపౌండ్ అమర్‌నగర్‌లో గల శ్రీఉమామహేశ్వర విజయగణపతి ఆలయంలో గురువారం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయంలోని శ్రీ సాయిబాబా వారికి పంచామృతాలతో అభిషేకం జరిపించారు. ఆలయ అర్చకులు రాంబిల్లి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో భక్తుల గోత్రనామాలతో బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు ఆలయాన్ని దర్శించుకున్నారు. వారికి బాబావారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

విద్యార్థులు హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

» డెప్యూటీ డీఈవో సోమేశ్వరరావు



విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న డెప్యూటీ డీఈవో సోమేశ్వరరావు

ఆరిలోవ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ బాలుర హోమ్‌లో ఉన్న ప్రతి విద్యార్థి వారి హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, సత్ప్రవర్తనతో మంచి పౌరులుగా ఎదగాలని విశాఖ జిల్లా డెప్యూటీ డీఈవో సోమేశ్వరరావు విద్యార్థులకు సూచించారు. దీన్‌దయాళ్‌పురంలో గల ప్రభుత్వ బాలుర గృహంలో గురువారం బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల దృష్టి ఎప్పుడూ చదువుపైనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా వ్యసనాలు, చెడు స్నేహాల జోలికి వెళ్లవద్దన్నారు. అప్పుడే మంచి పౌరులుగా రూపుదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. మంచి వారితో మాత్రమే స్నేహం చేయాలన్నారు. చదువుతో పాటు లలిత కళలలో ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. దీనివల్ల పిల్లల్లో వికాసం పెరుగుతుందన్నారు. రాష్ట్ర చైల్డ్ రైట్స్ అవేర్‌నెస్ కన్వీనర్ గొండు సీతారాం మాట్లాడుతూ తల్లిదండ్రులు చేసిన తప్పుల వల్ల పిల్లలు ఈ హోంకు వస్తున్నారన్నారు. విద్యార్థులంతా ఉపాధ్యాయులపై గౌరవభావంగా మెలగుతూ విద్యాబుద్ధులు నేర్చుకోవాలన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆర్‌సూర్యనారాయణ, వైద్యులు డాక్టర్ పీవీ నారాయణమూర్తి, రమణారావు, హోం సూపరింటెండెంట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరయ్యను వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అభినందనలు



సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఈశ్వరయ్యను సత్కరిస్తున్న ప్రణవ్ గోపాల్

సిరిపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఈశ్వరయ్యను వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ సన్మానించారు. గురువారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఈశ్వరయ్యను మర్యాదపూర్వకంగా కలసి పూలమాల అందించి, శాలువాతో సత్కరించారు. విద్యార్థి సంఘం నాయకుడుగా సేవలు అందించి, ప్రస్తుతం సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక కావడం అభినందనీయమని ప్రణవ్ గోపాల్ ప్రశంసించారు.

శనివారం వస్తే 'ఉక్కు' కాంట్రాక్టు కార్మికుల్లో భయం

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): శనివారం వస్తే చాలు ఉక్కు కాంట్రాక్టు కార్మికులు భయపడిపోతున్నారు. ఈ మధ్యన ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు సుమారు 5వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారు. ప్రస్తుతం కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ప్రతి శనివారం నిర్వహిస్తున్నట్టు సమాచారం.

శనివారం గడిస్తే మరో వారం రోజుల పాటు తమ పనికి ఢోకా లేదనే పరిస్థితి ప్లాంట్‌లో కనిపిస్తోంది. ఎటువంటి ముందస్తు నోటీసులు గాని, సమాచారం గానీ ఇవ్వకుండా కాంట్రాక్టు కార్మికులను యాజమాన్యం తొలగిస్తుందని ఇంటక్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కె.వంశీకష్ణ ఆరోపించార

చోరీ కేసులో వార్డు బాయ్ నిందితుడు

ఎంవీపీ కాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం వెంకోజీపాలెంలోని మెడికవర్ ఆసుపత్రిలో ఈసీజీ తీయించుకున్న మహిళ మెడలోని గొలుసు మాయం కేసులో ఎంవీపీ పోలీసులు వార్డు బాయ్‌ను గురువారం అరెస్టు చేశారు. ద్వారకా జోన్ నేర విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.చక్రధరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

ఈ నెల 16న రుక్మిణి అనే మహిళ అనారోగ్యంతో మెడికవర్ ఆసుపత్రిలో చేరారు. ఆమెకు సహాయకురాలిగా కోడలు చిన్మయేశ్వరి ఉన్నారు. అదే రోజు రాత్రి రోగిని ఈసీజీ పరీక్ష కోసం తీసుకువెళ్లగా, పరీక్ష అనంతరం రుక్మిణి మెడలోని 28 గ్రాముల బంగారు గొలుసు మాయమైంది. పిర్యాదు అందుకున్న ఎంవీపీ పోలీసులు ఎస్‌ఐ రవికుమార్ ఆధ్వర్యంలో చురుగ్గా దర్యాప్తు చేశారు. వివిధ సీసీ ఫుటేజీల పరిశీలన అనంతరం వార్డు బాయ్‌గా పనిచేస్తున్న సువ్వాన త్రినాథ్(51) గొలుసు చోరీ చేసినట్లు నిర్ధారణకు వచ్చారు. నిందితుడు పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలం జగన్నాథపురం గ్రామంలోని కనకం వీధికి చెందినవాడు. విశాఖపట్నంలోని అప్పుఘర్ దరి ముచ్చల వారి వీధిలో నివాసం ఉంటున్నాడు. నిందితుడి నుంచి బంగారం రికవరీ చేసి రిమాండ్‌కు తరలించారు.

విశాఖ వేదికగా 'డ్రింక్ ఫ్రమ్ ట్యాప్' ప్రాజెక్ట్ వర్క్ షాప్

మాధవధార, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : నగరంలో కేంద్ర ప్రభుత్వ శాఖల సహకారంతో జీవీఎంసీ గురువారం నిర్వహించిన 'డ్రింక్ ఫ్రమ్ ట్యాప్' ప్రాజెక్ట్ వర్క్ షాప్‌లో భాగంగా హాజరైన పలు రాష్ట్రాల ప్రతినిధులు విశాఖ ఉత్తరంలోని మాధవధార స్కాడా 24 గంటల నీటి సరఫరా పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఇక్కడ నీటి సరఫరాలో చేపడుతున్న సాంకేతిక వినియోగాన్ని ఆసక్తిగా గమనించారు. అమృత్ 2.0 కార్యక్రమం కింద నిరంతర నీటి సరఫరా వ్యవస్థ అమలు తీరు, నిర్వహణ అంశాలను ప్రధానంగా కన్‌స్ట్రక్షన్ కంపెనీ మాధవధార కార్యాలయ ప్రతినిధులు సందర్శకులకు వివరించారు. జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్ ఆదేశాలతో చేపట్టిన వర్క్‌షాప్‌లో హాజరైన వారికి స్కాడా కార్యాలయంతో పాటు నివాసిత ప్రాంతాల్లో కొన్ని ఇళ్ల వద్ద అమలవుతున్న తాగునీటి సరఫరా, నీటి మీటర్ల అమరిక, నీటి పరిశుభ్రత అంశాల్ని ఎన్‌సీసీ ప్రతినిధులు వివరించారు.

అంబుజా సిమెంట్ కంపెనీ అంశాన్ని
కౌన్సిల్ అజెండాలో చేర్చాలని వినతి



మేయర్ పీలాశ్రీనివాసరావుకువినతిపత్రం అందజేస్తున్న సీపీఎం కార్పొరేటర్ గంగారావు

విశాఖపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధి పెదగంట్యాడలో ఏర్పాటు చేయ తలపెట్టిన అంబుజా సిమెంట్ కంపెనీ అంశాన్ని కౌన్సిల్ అజెండాలో చేర్చాలని కోరుతూ సీపీఎం కార్పొరేటర్ బి.గంగారావు మేయర్ పీలా శ్రీనివాసరావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. జనావాసాల మధ్య 40 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటుచేస్తున్న పరిశ్రమ వల్ల ప్రజలకు, పర్యావరణానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి కాబట్టి ఏర్పాటు ప్రతిపాదనను రద్దుచేయాలనికౌన్సిల్‌లో తీర్మానం చేసేందుకు వీలుగా అజెండాలో చేర్చాలని పలుమార్లు కోరినా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని లేఖలో పేర్కొన్నారు. నగరవాసుల ఆరోగ్యం, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని కౌన్సిల్‌లో చర్చించేందుకు వీలుగా 21న జరిగే సమావేశానికి టేబుల్ అజెండాగా చేర్చాలని గంగారావు విజ్ఞప్తి చేశారు.

సమష్టి కృషితోనే సీఐఐ సదస్సు విజయవంతం

» కలెక్టర్ హరేంధిరప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

సిరిపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా యంత్రాంగం అంతా సమష్టిగా కృషి చేయడం వల్ల భాగస్వామ్య సదస్సు విజయవంతం అయిందని విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. సీఐఐ సమ్మిట్ విజయవంతమైన నేపథ్యంలో బుధవారం రాత్రి వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాగస్వామ్య సదస్సు నిర్వహణలో బాధ్యతలు నిర్వహించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందరి కృషి వల్లే ఈ సదస్సు విజయవంతం అయిందన్నారు. పోలీసు కమిషనర్, జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ తన వెంట ఉండి, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో వెన్నుదన్నుగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగానికి తగిన మార్గదర్శకాలు జారీచేశామన్నారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎంతో శ్రమించారని, ప్రతిష్ఠాత్మకమైన సమ్మిట్ విజయవంతం అయినందుకు జిల్లా యంత్రాంగంలోని ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు.

పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ సీఐఐ సమ్మిట్ నిర్వహణలో వారి అనుభవాలను పంచుకున్నారు. అనంతరం సదస్సు విజయవంతంలో భాగస్వామ్యులైన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్, సీపీ, జేసీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రచయిత సుసర్ల సర్వేశ్వరశాస్త్రి, నరేశ్ రాజు, కె.బాబూరావు సత్యకుమార్, విద్యార్థులు

ఎంవీపీ కాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఎంవీపీ కాలనీలోని నగర శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. గ్రంథాలయాధికారి కేవీఎ ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్దెనిమిదో వార్డు కార్పొరేటరు గొలగాని మంగవేణి పాల్గొన్నారు. నగరవాసులు ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రంథాలయాలను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రముఖ రచయిత సుసర్ల సర్వేశ్వర శాస్త్రి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. తాను చిన్నతనం నుంచీ గ్రంథాలయాలను వినియోగించుకోవడం ద్వారా రచయితగా రూపుదిద్దుకున్నట్టు తెలిపారు. వైశ్యరాజు జ్యువెలర్స్ అధినేత నరేష్‌రాజు మాట్లాడుతూ సెల్‌ఫోన్ స్థానంలో పుస్తకం వినియోగించడం వల్ల జ్ఞానం పెరుగుతుందన్నారు. కేబీఆర్ అధినేత కె.బాబూరావు, సామాజిక కార్యకర్త సత్యకుమార్ తదితరులు ప్రసంగించారు. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

గ్యాస్ ప్రాజెక్టుల విస్తరణతో జీవనోపాధికి నష్టం

» బ్రెజిల్ సదస్సులో 'సమత' రవి



మాట్లాడుతున్న సమత ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రవి

సాగర్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్లోబల్ సౌత్ దేశాల్లో జరుగుతున్న భారీ గ్యాస్ ప్రాజెక్టులను నిలువరించాలని డిమాండ్ చేస్తూ బ్రెజిల్‌లో జరిగిన కాప్ 30వ క్లైమేట్‌చేంజ్ సదస్సుకు భారత్ నుంచి విశాఖపట్నంకు చెందిన సమత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మైన్స్ మినరల్ అండ్ పీపుల్స్ (ఎంఎం అండ్‌పీ) జాతీయ చైర్‌పర్సన్ రెబ్బాప్రగడ రవి పాల్గొని అంతర్జాతీయంగా పలు డిమాండ్లు ప్రవేశపెట్టినట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నవంబరు 19న భారీ గ్యాస్‌ప్రాజెక్టులను నిలువరించాలని డిమాండ్ చేస్తూ గ్లోబల్ సౌత్ దేశాలు అయిన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాల్లో వేలాదిమంది చేపడుతున్న నిరసన కార్యక్రమాల దృష్ట్యా కాప్-30 సదస్సు విశిష్టత సంతరించుకుందన్నారు. సదస్సులో భారత్‌లోని తూర్పు తీర ప్రాంత ఆదివాసీ సమాజాల తరపున మాట్లాడినట్లు తెలిపారు. భారతలో నివసిస్తున్న ఆదివాసీ, మత్స్యకార ప్రజలు తరతరాలుగా భూమితో , సముద్రంతో ఐక్యతగా జీవిస్తున్నారని, కానీ పెరుగుతున్న గ్యాస్ విస్తరణ అక్కడ తీరప్రాంతాల ప్రజలు , మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా భూమి,గాలి,నీరు ,అడవులు, కలుషితమవుతున్నాయన్నారు. సముద్రమట్టం పెరుగుదల,వాతావరణం మార్పులు నడుమ భారత్‌లో తీరప్రాంతాల ప్రజల మనుగడ దెబ్బతింటోందని వివరించారు.భారత భవిష్యత్తును కాపాడాలంటే ఆదివాసీ భూములను ఫాసిల్ ఇంధన కంపెనీలకు తాకట్టు పెట్టడం వెంటనే ఆపాలని ఆయన పిలుపునిచ్చారు. భూమి, సముద్రాల రక్షణ కోసం ప్రజల స్వరం మరింత బలంగా మారుతోందని, దీనిపై పలు ప్రపంచ దేశాలు భారత్‌కు విశేష స్పందన తెలియజేశాయని తెలిపారు. గ్లోబల్ సౌత్‌లో అన్ని కొత్త గ్యాస్, ఎల్ఎన్జీ ప్రాజెక్టులను తక్షణం రద్దు చేయాలి, ఫాసిల్ ఇంధన సబ్సిడీలను రద్దుచేసి, 100శాతం ప్రజాకేంద్రీకృత పునర్వినియోగ శక్తికి పెట్టుబడులు మళ్లించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. కాప్-30లో గ్లోబల్ సౌత్ ప్రజలు గొంతుకలు వినిపించేలా అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోవాలని కోరుతూ డిమాండ్ చేసినట్లు రవి తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ పురుషుల దినోత్సవం



ఉపాధ్యాయులు, సిబ్బందిని సత్కరిస్తున్న హెచ్‌ఎం రాధాకుమారి

అక్కయ్యపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ పురుషుల దినోత్సవం నేపథ్యంలో గ్రేటర్ 26వ వార్డు ఎన్జీజీవోస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి ఆధ్వర్యంలో టీచింగ్, నాన్ టీచింగ్ పురుష సిబ్బందికి మహిళా ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి గౌరవించారు. ఉపాధ్యాయునిగానే కాకుండా ఒక తండ్రిగా, కొడుకుగా, భర్తగా, సోదరుడిగా పురుషులకు ఎన్నో అవతారాలు పోషిస్తారని హెచ్‌ఎం రాధాకుమారి అన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి ఎంఎస్‌వీ విశ్వనాథం, ఉపాధ్యాయులు కిశోర్, అప్పారావు, శ్రీనివాస్, అప్పారావు, కిరణ్‌కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శివలింగానికి రుద్రాభిషేకం



అభిషేకం చేస్తున్న భక్తులు

అక్కయ్యపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం ఆఖరి రోజైన గురువారం రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయి ధ్యాన మందిరంలో భక్తులు స్వహస్తాలతో శివలింగానికి రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే పంచామృతాభిషేకం, విభూది, అన్నాభిషేకం చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, త్రిపురాన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హరిదాసుకు సత్కారం



యతిరాజు భాగవతార్‌ను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అక్కయ్యపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం సందర్భంగా 26వ వార్డు రామకృష్ణానగర్‌లోని రామలింగేశ్వరాలయంలో గురువారంమహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ప్రతిరోజూ హరికథా కాలక్షేపం చేస్తున్న హరిదాసు యతిరాజు, శివ శ్రీమన్నారాయణ భక్తి గీతాలు ఆలపిస్తున్న శ్రీనివాస్ రామకృష్ణ శర్మ, దేవస్థానం అర్చకుడు నాగశాస్త్రి మూర్తికి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముక్కా శ్రావణి, ఆలయ అభివృద్ధి దాతలు దాసరి పరశురామయ్య, ద్వారపూడి సుబ్బారెడ్డి, మేడపాటి నంద కిశోర్, ముక్కా కిశోర్, కాళ్ళ సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈపీడీసీఎల్ ఈఈ పొలాకి శ్రీనివాసరావు తెలిపారు. మధుసూదన్‌నగర్, దుర్గా కైలాస్‌నగర్, కస్తూరినగర్-1, 2, పోలీస్ క్వార్టర్స్, కైలాసపురం ప్రధాన రహదారి, ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వాల లక్ష్యం

» ఎంపీ శ్రీభరత్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్, పాల్గొన్న కార్పొరేటర్లు శ్రావణి, ఉషశ్రీ, హనోక్, జడ్పీ రాము, బీజేపీ నేత శ్యామలాదీపిక తదితరులు

అక్కయ్యపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్-2.0 గృహ ఆమోద పత్రాలను గురువారం షాదీఖానాలో ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజుతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వాలు వివిధ పథకాలను ప్రవేశపెడుతున్నాయన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రూ.2.5 లక్షలు దశల వారీగా అందించనున్నట్టు చెప్పారు. కేంద్రం లక్షన్నర రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తుందన్నారు. లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో 26వ వార్డు కార్పొరేటర్ ముక్కా శ్రావణి, కార్పొరేటర్లు పెద్దిశెట్టి ఉషశ్రీ, కంపా హనోక్, నాయకులు శ్యామల దీపిక, బొడ్డేటి మోహన్, ఈతలపాక సుజాత, రఘునాథ్, జోనల్ కమిషనర్ రాము తదితరులు పాల్గొన్నారు.

మూన్నాళ్ల ముచ్చటగానే లంగ్స్

యథావిధిగా చిరు వ్యాపారాలతో నిండిపోతున్న రోడ్లు



రైతు బజార్ వద్ద తోపుడు బండ్లతో నిండిన రోడ్డు

కంచరపాలెం,నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఆక్రమణకు గురైన ఫుట్‌పాత్‌లు, రోడ్లకు పూర్వవైభవం తీసుకొచ్చి సుందర నగరంగా మార్చాలనే ఉద్దేశంతో జీవీఎంసీ కమిషనర్ చేపట్టిన ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమం మూణ్ణాళ్ల ముచ్చటగానే నిలిపోయింది. ఒకటి రెండు రోజులు జీవీఎంసీ అధికారులు, సిబ్బంది హడావుడి చేసి కొన్ని చోట్ల ఆక్రమణలను తొలగించారు. దీంతో తొలగించిన ప్రాంతాల్లో రోడ్లు, నడక మార్గాలు చాలా విశాలంగా ట్రాఫిక్ రహితంగా చూడముచ్చటగా కనిపించాయి. అయితే ఆ సౌకర్యం శాశ్వతంగా ఉంటుందనుకున్న నగరవాసుల సంతోషం కలగానే మిలిలింది. వర్తకులు, రాజకీయ ప్రతినిధుల నుంచి అధికారులకు తీవ్ర ఒత్తిడిలు రావడమో లేదా మరే ఇతర కారణం వల్లనో ఆక్రమణల తొలగింపు ప్రక్రియను నిలిపేశారు. ఫలితంగా మరుసటి రోజు నుంచే రోడ్లు, నడక మార్గాలు తోపుడు బండ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, చిరు వర్తకులతో నిండిపోయాయి. దీంతో పాదచారులు, వాహనదారులు సమస్యలు యథావిధిగానే మిగిలిపోయాయి. కంచరపాలెం మెట్టు నుంచి ఊర్వశి జంక్షన్ వరకు ఈ పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. రైతుబజార్ దగ్గర అయితే కొనుగోలుదారులు బజార్‌లోకి వెళ్లలేని పరిస్థితి. ఈ మార్గంలో ఉదయం. సాయంకాలం వాహనదారులు పడుతున్న అవస్థలు ఎవరికీ పట్టకపోవడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జీవీఎంసీ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి వాహన రాకపోకలకు సజావు వాతావరణం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

జాతీయ స్థాయిలో శ్రీకృష్ణావిద్యామందిర్ విద్యార్థుల ప్రతిభ



బహుమతులు గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

సీతంపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) :ద్వారకానగర్‌లో గల శ్రీకృష్ణవిద్యామందిర్ విద్యార్థులుజాతీయ స్థాయిలో సంస్కృతీ మహోత్సవ్, గణితం, విజ్ఞాన మేళాలో పలువురు విద్యార్థులు బహుమతులు సాధించారు. దక్షిణ మధ్య క్షేత్రంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ఉన్న విద్యార్థులు ఓవరాల్ చాంపియన్ షిప్‌ను గణిత, విజ్ఞాన మేళాలో కైవసం చేసుకున్నారు. విద్యార్థులు సాధించిన ఘన విజయానికి పాఠశాల యాజమాన్యం, పాఠశాల ప్రభారీ డాక్టర్ అంజుని ప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారావు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను, బహుమతులను అందజేశారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నర్మద, ఉప ప్రధానాచార్యులు వి.నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

బీవీకే కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు



సమావేశంలో మాట్లాడుతున్న బీవీకే కళాశాల డైరెక్టర్ పూసపాటి వేంకటపతి రాజు

సీతంపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ద్వారకానగర్‌లో గల బీవీకే కళాశాలలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల డైరెక్టర్ పూసపాటి వేంకటపతి రాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు మానవ జీవిత వికాసానికి మార్గదర్శకాలని, పుస్తకం మస్తకాన్ని మార్చే సాధనమన్నారు.

గ్రంథాలయాలు, గ్రంథాల ప్రాధాన్యాన్ని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రత్నశేఖర్ మాట్లాడుతూ మనిషి ఎదుగుదలలో పుస్తక పఠనం మేలు చేస్తుందన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ ఉమ్మడి మహేష్, జూనియర్ కళాశాల లైబ్రేరియన్ గన్న ప్రసాద్ నాయుడు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



కార్మికులకు వస్త్రాలు అందజేస్తున్న కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి

సీతమ్మధార, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : గత నాలుగేళ్ళుగా ఎదురుచూస్తున్న జీవీఎంసీ కార్మికులకు ఎట్టకేలకు వస్త్రాలను పంపిణీ చేశారు. గ్రేటర్ విశాఖ 24వ వార్డులో ఇంచార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వస్త్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి విచ్చేసి కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. నాలుగేళ్ళుగా ఎదురుచూస్తున్న కార్మికులకు మహిళలకు మూడు చీరలు, మూడు టవల్స్‌ను, మగవారికి మూడు యూనిఫాం దుస్తులు, మూడు టవల్స్ చొప్పున అందజేశారు. కార్యక్రమంలో శానిటరీ సెక్రటర్లు సత్యనరాయణ, లక్ష్మి, కోట రమణ, బాచీ, సారాన్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే గ్రేటర్ 26, 27, 43 వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు గురువారం పంపిణీ చేశారు. ఆయా వార్డుల్లోని కార్పొరేటర్లు ముక్కా శ్రావణి, టీడీపీ అధ్యక్షుడు ముక్కా కిశోర్‌కుమార్, గొలగాని వీరారావు బుజ్జి, 43వ వార్డు టీడీపీ, బీజేపీ అధ్యక్షులు బొడ్డేటి మోహన్, ఎస్.రఘునాథ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పారావు కార్మికులకు వస్త్రాలు అందించారు. కార్యక్రమంలో 27వ వార్డు టీడీపీ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, శానిటరీ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సచివాలయం కార్యదర్శులు వాసు, లక్ష్మణ్, విహారిక పాల్గొన్నారు.



వస్త్రాలు అందిస్తున్న కార్పొరేటర్ వీరారావు బుజ్జి

చందనోత్సవం ఆదాయం రూ.2.99 కోట్లు

... 5వ పేజీ తరువాయి

సంగతి తెలిసిందే. అధికారుల లెక్కల ప్రకారం రూ.1,500 టికెట్లు 3,496 విక్రయం ద్వారా రూ.52,44,000, రూ.1,000 టికెట్లు 13,803 విక్రయాలు జరగ్గా రూ.1,38,03,000, రూ.300 టికెట్లు 15,495 విక్రయించగా రూ.46,48,500 వచ్చాయి. ప్రత్యక్షంగా మాత్రమే కాకుండా ఆన్‌లైన్‌లో రూ.1,000 టికెట్లు 3,999 విక్రయించగా రూ.39.99 లక్షలు, రూ.300 టికెట్లు 7,591 అమ్మకాలు జరగ్గా రూ.22,77,300 లభించింది. మొత్తం ఆన్‌లైన్‌లో, ప్రత్యక్షంగా, బ్యాంకులలో 44,385 టికెట్లు విక్రయించగా, వాటిద్వారా రూ.2,99,71,800 ఖజానాకు చేరింది.

హార్బర్‌లో ఫిక్స్‌డ్ జెట్టీలు

... 5వ పేజీ తరువాయి

మంజూరు చేసింది. ఆ తరువాత పనుల ప్రారంభంలో జాప్యం, ఫ్లోటింగ్ జెట్టీలకు బదులుగా ఫింగర్ జెట్టీల నిర్మాణం చేపట్టాల్సి రావడంతో బడ్జెట్ రూ.178.51 కోట్లకు పెంచారు. అందులో కేంద్ర మత్స్య శాఖ రూ.50 కోట్లు, నౌకాయాన శాఖ రూ.50 కోట్లు, విశాఖపట్నం పోర్టు రూ.50.96 కోట్లు సమకూర్చాయి. మిగిలిన మొత్తం అంటే రూ.27.55 కోట్లు పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం కింద సమీకరించారు. హార్బర్ ఆధునికీకరణ పనుల్లో ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటు, అంతర్గత రహదారులు, కాలువలు, కోల్డ్ స్టోరేజీ, ప్యాకింగ్ యూనిట్, ఓవర్‌హెడ్ ట్యాంక్, ఆఫీస్ భవనం పూర్తయ్యాయి. చేపలను వేలం వేసుకునే హాళ్లు, ఫింగర్ జెట్టీలు నిర్మాణంలో ఉన్నాయి.

ఇంకో ఆరు నెలలు

- లక్ష్మణరావు, జాయింట్ డైరెక్టర్, మత్స్య శాఖ

ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు కాసింత నెమ్మదిగా జరుగుతున్నాయి. వర్షాలు, తుఫాన్ల కారణంగా అనుకున్న సమయానికి పనులు పూర్తికావడం లేదు. నవంబరు నెలాఖరుకే పూర్తిచేస్తామని పోర్టు యాజమాన్యం తెలిపింది. అయితే ఇప్పుడు జరుగుతున్న తీరు ప్రకారం చూస్తే ఇంకో ఆరు నెలలు పడుతుందని భావిస్తున్నాం.

కమర్షియల్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం

... 5వ పేజీ తరువాయి

దెబ్బతిన్నాయి. భవనానికి నష్టం వాటిల్లింది. ఆస్తి నష్టం సుమారు రూ.50 లక్షలు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.

స్తంభించిన ట్రాఫిక్..

జాతీయ రహదారిపై భవనం అగ్ని ప్రమాదానికి గురై మంటలు ఎగిసిపడడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మద్దిలపాలెం నుంచి హనుమంతువాక జంక్షన్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టి పరిస్థితిని చక్కదిద్దారు.

పది మందిని రక్షించిన యువకులు

మంటలు అంటుకున్న భవనం పైఅంతస్థులో ఉన్న జిమ్ ఉంది. కింద లిఫ్ట్ వద్ద చెలరేగిన మంటలు పైన ఉన్న జిమ్ వరకు వెళ్లిపోయాయి. అప్పటికే జిమ్‌లో పది మంది వర్కవుట్స్ చేస్తున్నారు. ఒక్కసారిగా మంటలు, పొగ చెలరేగడంతో అందులో చిక్కుకున్నారు. సెంటర్ చుట్టూ పొగలు కమ్మేయడంతో భయాందోళనలకు గురయ్యారు. ఆ సమయంలో జిమ్‌లో ఉన్న ఎస్.సురేశ్, వై.దినేష్‌లు భయపడకుండా భవనం నుంచి బయటపడే ఆలోచన చేశారు. అదే సమయానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకున్నారు. జిమ్ సెంటర్‌లో ఇరుక్కున్న వారిని రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది బిల్డింగ్ వెనుక నుంచి పైకి వెళ్లారు. అప్పటికే సురేష్, దినేష్‌లు సీలింగ్ రేకులు విరగ్గొట్టి అందులో నుంచి జిమ్‌లో ఇరుక్కున్న వారిని పైకి చేరవేశారు. వాళ్లని ఫైర్ సిబ్బంది వెళ్లి కిందకు దింపడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

బాబాకు ప్రత్యేక పూజలు

గోపాలపట్నం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రశాంతినగర్‌లో కొలువైన శ్రీ షిర్డీసాయిబాబా ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా విగ్రహానికి పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది భక్తులు బాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే పిగణబాబు బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

వైభవంగా అంబలం పూజ

మల్కాపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): శ్రీహరిపురం మహాత్మాగాంధీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో శ్రీ షిర్డీసాయి బాబా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అంబలం పూజలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డొప్పలతో 18 పడిమెట్లను కట్టి పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అయ్యప్పస్వామి చిత్రపటాన్ని పెట్టి పూజలు చేశారు. వేలాది మంది అయ్యప్ప భక్తులు, భవానీలు ఈ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఐస్ దిమ్మలతో హిమలింగం తయారు చేసి పూజలు చేశారు. ఈ లింగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే సాయిబాబా విగ్రహం తయారు చేయించి ఆ ప్రాంగణంలో ఉంచారు. ఇది భక్తులను ఆకట్టుకుంది.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

» టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్

కూర్మన్నపాలెం,నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): అన్నం పరబ్రహ్మ స్వరూపమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. 87 వార్డు వడ్లపూడిలో బ్రహ్మసూత్ర శివాలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా బొండా జగన్ మాట్లాడారు. ఈ ఆలయంలో ఉన్న స్వామివారిని దర్శించుకోవడానికి పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అలాగే 86వ వార్డు మాతృశ్రీనగర్‌లో ఉన్న విశ్వేశ్వర దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వ్యాగ్రేశ్వర శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి విశేషంగా పూజలు, దీపారాధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోలి పాడ్యమికి చెరువులు సిద్ధం

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం ఆఖరి రోజున నిర్వహించే పోలి పాడ్యమి కార్తీక దీపోత్సవానికి తుంగ్లాం చెరువుతో పాటు నాతయ్యపాలెం కృష్ణమహంతి చెరువు, అక్కిరెడ్డిపాలెం చెరువులను సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా రెండు చెరువుల వద్ద కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు అమర్చారు.

ముగిసిన అన్నసమారాధన

వేపగుంట, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం గురువారంతో గుముగుస్తున్న సందర్భంగా నూకాలమ్మ ఆలయంలో ప్రజలకు అన్నసమారాధన నిర్వహించారు. చివరి రోజు కార్యక్రమంలో కార్పొరేటర్ రాపర్తి కన్నా, శైలజ దంపతులు పూజలు చేసి అన్న సమారాధ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అక్టోబరు 20 నుంచి అన్న సమారాధన నిర్వహిస్తున్న విషయం విదితమే

26న సుబ్రహ్మణ్య షష్ఠి

డాబాగార్డెన్స్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : డాబాగార్డెన్స్‌లోని శివరామకృష్ణ దేవాలయంలో ఈనెల 26న సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో సురేశ్‌బాబా తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అర్చకుడు బులుసు సాయి కృష్ణశర్మ ఆధ్వర్యంలో ఆ రోజు సాయంత్రం 6 గంటలకు స్వామివారి కల్యాణం జరుగుతుందన్నారు. కల్యాణంలో పాల్గొనే భక్తులు ముందుగా దేవస్థానం నిర్ణయించిన రుసుం చెల్లించి, పాల్గొనాలని కోరారు.

దుస్తులు పంపిణీ

అల్లిపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ప్రజా ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల సేవలు కీలకమని 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. గురువారం ఆయన వార్డులోని జోనల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు అందజేత

డాబాగార్డెన్స్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 31వ వార్డు పరిధిలోని కాస్లిక్ కాంప్లెక్స్ దగ్గర నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి వార్డు టీడీపీ అధ్యక్షుడు బత్తిన నవీన్‌కుమార్ గురువారం నిత్యావసర సరకులు అందజేశారు. ఆ కుటుంబానికి చెందిన చాను భర్త ఖాదర్‌వల్లి ఇటీవల మృతి చెందడంతో నవీన్ బాధితులను పరామర్శించి, సరకులు అందించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

మహారాణిపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : సూర్యాబాగ్‌లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరుగుతున్న 58వ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. ముగింపు వేడుకల్లో వారం రోజుల పాటు పాఠకులకు, విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. కుమార్‌రాజు, పాలకవర్గం సభ్యులు చిన్ని కృష్ణ, తిరుమల కుమారి, కేవీ నరసింహులు, కె. సోమశేఖర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎరుకుమాంబ ఆలయ హుండీ లెక్కింపు

అక్కయ్యపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : దొండపర్తిలో వేంచేసియున్న ఎరుకుమాంబ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ.3,89,639లు వచ్చిందని ఆలయ ఈవో డీవీఎస్ సురేశ్‌బాబా తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 2 నుంచి గురువారం వరకు 78 రోజులకు వచ్చిన ఆదాయం ఇది అని పేర్కొన్నారు. గోపాలపట్నంకు చెందిన శ్రీహరి సేవా సంఘం సభ్యులు హుండీని లెక్కించినట్టు తెలిపారు.

ఉన్నత విలువలు అలవర్చుకోవాలి : ఎంపీ శ్రీభరత్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీభరత్

డాబాగార్డెన్స్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చునని ఎంపీ ఎం. శ్రీభరత్ అన్నారు. గురువారం ఆయన విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిభ ఉన్నవారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విద్యా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పెంచుకుంటూ వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని చెప్పారు. అనంతరం బోధనా పద్ధతులు, కొత్త కోర్సుల ఆమోదం, ఇంటర్న్‌షిప్ తదితర అంశాలపై విద్యార్థినులతో చర్చించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. మంజుల అధ్యక్షత వహించగా వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, అధ్యాపకులు అనూష, శరణ్య, కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వం లక్ష్యం

- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



హైస్కూల్‌నుప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

డాబాగార్డెన్స్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వం లక్ష్యమని దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు.గురువారం ఆయన 31వ వార్డులోని డాబాగార్డెన్స్ రోడ్డులో జీవీఎంసీ ఆర్‌బీఎంయూపీ ఉన్నత పాఠశాలను ప్రారంభించారు. అలాగే పొట్టిశ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దానికి పైగా ఈ పాఠశాల కేవలం 8వ తరగతి వరకే ఉండేదని, పాఠశాల ఉన్నతి గురించి పూర్వ ప్రధానోపాధ్యాయుడు హనుమంతు ప్రభాకర్ తనకు పలు మార్లు విన్నవించారని చెప్పారు. ఆయనతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికుల కోరిక మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాఠశాలను అప్‌గ్రేడ్ చేశామని చెప్పారు. ఇందులో డీఈఓ ప్రేమ్‌కుమార్ కృషి కూడా ఉందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు.

సెబాస్టియన్ కాలనీలో ఎన్ఎస్ఎస్ శిబిరం



కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

జ్ఞానాపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం ప్రాంతంలోని సెబాస్టియన్ కాలనీలో సెయింట్ జోసెఫ్ కళాశాల విద్యార్థులు గురువారం నుంచి ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని వార్డు కార్పొరేటర్ కొడిగుడ్ల పూర్ణిమా శ్రీధర్ ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ అధికారిణి కె. మాణిక్య కుమారి నేతృత్వంలో 50 మంది వలంటీర్లు వారం రోజుల పాటు కాలనీలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు. కాగా ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు కొడిగుడ్ల శ్రీధర్ క్యాన్సర్ రోగికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు.

టెన్త్ పరీక్షలకు 100 రోజుల ప్రణాళిక

... 5వ పేజీ తరువాయి

పదో తరగతి ప్రణాళిక గురించి తల్లిదండ్రులకు వివరిస్తారు.

విద్యార్థుల సామర్థ్యం మేరకు రెండు కేటగిరీలుగా విభజించాలని నిర్ణయించారు. ఇప్పటివరకూ నిర్వహించిన పరీక్షలలో వచ్చిన మార్కులు, తరగతి గదిలో ప్రతిభ ఆధారంగా ఏ,బీ కేటగిరీ విద్యార్థులను ఒక గ్రూపుగా, సీ,డీ కేటగిరీ విద్యార్థులను మరో గ్రూపుగా గుర్తించారు. ఏబీ గ్రూపునకు ఒక మోడల్, సీ,డీ గ్రూపునకు మరో మోడల్ స్టడీ మెటీరియల్ రూపొందించి అందజేయనున్నారు. స్టడీ మెటీరియల్‌ను స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్‌టీ) రూపొందించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సుమారు తొమ్మిది వేల మందికి మెటీరియల్‌ను ఉచితంగా సరఫరా చేయనున్నారు. ఇంకా జిల్లా స్థాయిలో సబ్జెక్టు టీచర్లతో ఒక ఫోరం ఏర్పాటుచేసి ప్రత్యేకించి మెటీరియల్ రూపొందించారు. కాగా 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు ఒక సబ్జెక్టుపై 20 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. అదేరోజు మూల్యాంకనం చేసి విద్యార్థులకు అందజేస్తారు. తద్వారా విద్యార్థులు ఏఏ పాఠ్యాంశాల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని, వాటిపై మరింత దృష్టి కేంద్రీకరించేలా చూస్తారు. ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం గంటపాటు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. ఇప్పటికే పలుచోట్ల విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఎలా చదువుతున్నదీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షిస్తున్నారు.

విద్యా సంవత్సరం చివర్లో తొమ్మిది విద్యార్థులకు టెన్త్ పాఠాలు

ప్రస్తుత విద్యా సంవత్సరం ముగింపు సమయంలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు టెన్త్ పాఠాలు బోధించనున్నారు. సుమారు 40 రోజులపాటు ప్రతిరోజు కొంత సమయం పదో తరగతి పాఠాలు బోధన చేయనున్నారు. ఇటువంటి విధానం ప్రైవేటు పాఠశాలల్లో చాలాకాలం క్రితం నుంచి అమలుచేస్తున్నారు. ఆ సంప్రదాయాన్ని ప్రభుత్వ బడుల్లో ఈ ఏడాది నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. దీనివల్ల 2026-27 విద్యా సంవత్సరంలో పదో తరగతికి వచ్చే విద్యార్థులకు కొంతవరకు అవగాహన ఉంటుందంటున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మూడు నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు కూడా 100 రోజుల ప్రణాళిక రూపొందించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలనే సంకల్పంగా దీనిని అమలుచేయనున్నారు.

టెన్త్‌లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం

- నిమ్మక ప్రేమ్‌కుమార్, డీఈవో

పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికోసం 100 రోజుల ప్రణాళిక రూపొందించాం.సామర్థ్యం బట్టి విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించాం. వీరికి ప్రత్యేకించి మెటీరియల్ సిద్ధం చేశాం. ప్రతి పాఠశాలలో రెండుపూటలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తాం. రాత్రి సమయాల్లో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి చదువుతున్నారా?, లేదా అనేది పరిశీలిస్తున్నాం. ప్రతి విద్యార్థిపై ఫోకస్ పెట్టాం. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువుపై శ్రద్ధ చూపాలి.

పీఎఫ్ కార్యాలయంలో మరింత మెరుగైన సేవలు

మురళీనగర్,నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) ; విశాఖ ప్రాంతీయ భవిష్యనిధి (ఈపీఎఫ్) కార్యాలయంలో మరింత వేగవంతమైన, స్నేహ పూర్వక సేవల్ని విస్తరిస్తామని ఈపీఎఫ్ ఉద్యోగుల సంఘం విశాఖ రీజినల్ కార్యాలయ ఉపాధ్యక్షుడు పి. శ్రీనివాసవర్మ అన్నారు. ఈపీఎఫ్ మెంబర్ సెటిల్‌మెంట్ క్లెయిమ్స్ నుంచి నిధి ఆప్ కే నికట్‌లో వచ్చే గ్రీవెన్స్ వినతులను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. గురువారం విశాఖ ఉప ప్రాంతీయ పీఎఫ్ కార్యాలయ ఉద్యోగుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఎఫ్ ఆర్గనైజేషన్‌ను మరింత బలోపేతం చేసేందుకు ఉద్యోగుల సంఘం నుంచి కృషి చేస్తామన్నారు. అనంతరం విశాఖ రీజినల్ పీఎఫ్ కార్యాలయ పరిధిలోని 3 జిల్లాలకు ఉద్యోగుల సంఘం కొత్త కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. యూనిట్ ఉపాధ్యక్షుడిగా పి. శ్రీనివాసవర్మ, కార్యదర్శిగా డి. జగదీశ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి. శివకుమార్, కోశాధికారిగా వై. ధర్మేంద్రను ఎన్నుకున్నారు. వీరితో పాటు ముగ్గురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లను ఎన్నుకున్నారు. ఈ విధంగా రాష్ట్రంలోని నాలుగు పీఎఫ్ కార్యాలయాల పరిధిలోని ఉద్యోగుల సంఘాల ప్రతినిధులంతా కలసి రాష్ట్ర అధ్యక్షుడ్ని ఎన్నుకుంటారని యూనియన్ సభ్యులు తెలిపారు.



జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌కు వినతి పత్రం అందిస్తున్న కార్పొరేటర్ గుడివాడ అనూష

వార్డులో సమస్యలు పరిష్కరించాలని వినతి

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): నాతయ్యపాలెం- అక్కిరెడ్డిపాలెం కాలనీల మధ్య ఒక క్రాస్ ఓవర్‌బ్రిడ్జి నిర్మించి ఈ కాలనీల ప్రజలను రోడ్డు ప్రమాదాల నుంచి రక్షించాలని, తమ వార్డులో సమస్యలను పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌కు 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అక్కిరెడ్డిపాలెం, మింది, అప్పన్నకాలనీల్లో రహదారులు, కాలువలను నిర్మంచడంతో పాటు పార్కులు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు.

కాలబైరవుడికి పూజలు

అగనంపూడి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 85వ వార్డు పెదమడకలోని ఉమామహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కాలబైరవ స్వామికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సదర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషెకాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేడు సంత ఆశీల వేలంపాట

అగనంపూడి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక జగన్నాథస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి బుధవారం నిర్వహించే వారపు సంత, ఆశీల వేలంపాటను శుక్రవారం నిర్వహించనున్నామని ఆలయ ఈవో పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండేళ్ల కాల పరిమితిలో కూడిన ఆశీల వేలం నిర్వహిస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

అబద్ధపు హామీలతో మోసం

» మాజీ ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పెందుర్తి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): హామీలను నెరవేర్చలేక కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. రాంపూరంలో ఉన్న వైసీపీ కార్యాలయంలో గురువారం 93వ వార్డు వైసీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో వైసీపీ బలోపేతం, ప్రభుత్వ మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తదితర అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలని** : లీలామహల్, శరత్, రామ, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), ఎస్.వి.సి.లిఖిత (శ్రీహరిపురం), సీతా రామయ్య (పరవాడ),
- **కాంత** : మెలోడి, శ్రీకన్య-2 (గాజువాక),
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **సంతాన ప్రాప్తిరస్తు** : కిన్నెర(మద్దిలపాలెం), శ్రీకన్య హెవెన్ (గాజువాక)
- **ది గర్ల్ ఫ్రండ్** :శ్రీకన్య, కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 19, టమాటా 44, వంకాయలు (తెలుపు) 50, వంకాయలు (నలుపు) 60, బెండకాయలు 64, పచ్చిమిర్చి 42, కాకరకాయలు 60, బీరకాయలు 60, ఆనపకాయ 34,కాలీఫ్లవర్ 44, క్యాబేజి 28, క్యారెట్ 58, దొండకాయలు 56, బంగాళ దుంపలు 19,అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 70, బరబాటి 60, ముల్లంగి 48, నిమ్మకాయలు (కిలో) 55, బద్దచిక్కుడు 56, దోస కాయలు 38, వెల్లుల్లి (పెద్దవి) 60, కొబ్బరికాయ (పెద్దది) 38, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 32, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 34, చిలగడదుంపలు 38, కంద 50, గోరు చిక్కుడు 60, కూర పెండలం 36, బ్రకోలి 45, పనసపొట్టు 180, కొం డఉసిరి 70, కరివేపాకు (కిలో) 68, కొత్తిమీ ర (పెద్దకట్ట) 30, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 7, తోటకూర(కట్ట) 4, మామిడికాయలు 60, బూడి ద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడిఅల్లం64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	635
విజయనగరం	639
శ్రీకాకుళం	639

చికెన్ ధరలు	
బ్రాయిలర్	
రైతు ధర	107
లైవ్ ధర	127
విత్ స్కిన్	224
స్కిన్‌లెస్	234

గ్రంథాలయ వారోత్సవాలు సంపూర్ణం

» వివిధ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం
» పుస్తక పఠనంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రజాప్రతినిధుల పిలుపు



బహుమతుల ప్రదానోత్సవంలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం జోడించి గ్రంథాలయాలను నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. గ్రంథాలయంలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు చేపడతానని తెలిపారు. గ్రంథాలయాలను వినియోగించుకోవాలని యువతకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. వారోత్సవాలను నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన గ్రంథాలయాధికారి ఎన్‌వీ.నరసింహాన్ని అభినందించారు. అనంతరం పలు పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

పెదగంట్యాడ: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పెదగంట్యాడ శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు గురువారం బహుమతుల ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చిత్రలేఖనం, మ్యూజికల్ ఛైర్, రంగోళి, పేపర్‌క్రాఫ్ట్, వ్యాసరచన పోటీల్లో విజేతలైన వారికి నడుపూరు జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్, కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, సాహిత్య సుధవ్యవస్థాపకుడు అద్దంకి రాఘవా చార్యలు ఈ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పీవీ.రమణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విజ్ఞానానికి నిలయం..

పెందుర్తి: యువత, చిన్నారులు గ్రంథాలయాలను వినియోగించుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని డీఆర్సీ ట్రస్ట్ అధినేత దాడి రమణచిట్టి అన్నారు. పెందుర్తి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. వివిధ పోటీల్లో విజేతలకు ఈ ముగింపు కార్యక్రమంలో రమణచిట్టి బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం లభిస్తుందని అన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేగి దివాకర్ మాట్లాడుతూ యువత గ్రంథాలయాలను విజ్ఞాన దేవాలయాలుగా భావించి జీవిత లక్ష్యం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బి.సూర్యకళ, స్థానిక నాయకులు, పాఠకులు పాల్గొన్నారు.

మహిళలు విద్యావంతులు అవ్వాలి

మల్కాపురం: మహిళలు విద్యావంతులైనప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ములగాడ ఎంఈవో ఎల్‌బీ వెంకటరావు పేర్కొన్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయంలో గురువారం నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం ఆయన మాట్లాడుతూ పుస్తకాలను చదవడం వల్ల సమస్యలను పరిష్కరించే శక్తి వస్తుందని, అది జీవితంలో విజయం సాధించడానికి ఎంతగానో ఉపయోపడుతుందని అన్నారు. ఒత్తిడిని తగ్గించడానికి పుస్తక పఠనం ఎంతగానో ఉపయోగపడుతుందని టీడీపీ స్థానిక సీనియర్ నాయకుడు కాకి పోలిరెడ్డి అన్నారు. ఈ సమావేంలో జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి, గ్రంథాలయాధికాని అజేయ్‌కుమార్, మల్కాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, జీవీఎంసీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అరుణకుమారి, ఉపాధ్యాయులు ప్రసంగించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. వారోత్సవాలను విజయవంతంగా పూర్తి చేసినందుకు గ్రంథాలయాధికారి అజేయ్‌కుమార్‌ను సత్కరించారు.

ప్రజల సంతోషమే పీఎం మోదీ లక్ష్యం

» బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు

గాజువాక, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): దేశంలో అందరూ సంతోషంగా ఉండాలన్నదే ప్రధాన మోదీ లక్ష్యమని, ఆ దిశగా దేశం ముందుకు సాగుతోందని బీజేబీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు అన్నారు. గాజువాకలో గురువారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ మరింత బలోపేతం కావాలని, ఇందుకు అధిక చేరికలు ముఖ్యమని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా అందరిని కలుపుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని, ప్రపంచ దేశాలు నేడు భారత్‌వైపు చూస్తున్నాయన్నారు. గాజువాక ఇన్‌చార్జి కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ గాజువాకలో పార్టీ బలంగా ఉంద, అందరి సహకారంతో మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇటీవల పార్టీలో చేరిన దామా సుబ్బారావు మాట్లాడుతూ మోదీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

'ఫిబ్రవరి నెల నుంచి జీతాలు పెంచాలి'

మల్కాపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కోరమాండల్ ఎరువుల కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 2026 ఫిబ్రవరి నుంచి వేతనాలు పెంచాలని కాంట్రాక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ సత్యనారాయణ మూర్తి(నాని) పేర్కొన్నారు. కోరమాండల్ ఎరువుల కర్మాగారం మెయిన్ గేటు వద్ద గురువారం ఉదయం యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ స్కిల్డ్ కార్మికుడికి రోజుకు రూ.900, సెమీస్కిల్డ్ కార్మికుడికి రూ.1050, స్కిల్డ్ కార్మికుడికి రూ.1200, ఇవ్వాలని కోరారు. క్యాంటీన్‌లో మెరుగైన భోజన సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి యూనియన్ ప్రతినిధి చుక్క సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్ రోడ్డు మధ్యలో పార్కింగ్ ఏర్పాటు



గాజువాక మార్కెట్ రోడ్డులో నిలిపిన ద్విచక్ర వాహనాలు

గాజువాక, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గాజువాక మార్కెట్ రోడ్డులో పార్కింగ్ వాహనదారులకు ఊరట లభించింది. మార్కెట్ రోడ్డును ఇటీవల కాలంలో విస్తరించారు. అయినా దుకాణదారులు రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉండేవి. దీంతో గాజువాక పోలీసులు దీనికి శాశ్వత పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా రోడ్డు మధ్యలో ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించారు. దీంతో రెండు వైపులా వాహనాలు వెళ్లేందుకు అవకాశాం లభించింది. దుకాణదారులు కూడా రోడ్డుపై వ్యాపారం నిర్వహించకుండా నిలువరించారు. మార్కెట్ రోడ్డులో పార్కింగ్ విషయంలో పోలీసులు తీసుకున్న నిర్ణయాన్ని పలువురు వాహనదారులు అభినందిస్తున్నారు.

దువ్వాడ రైల్వే స్టేషన్ సమస్యలపై వినతి

కూర్మన్నపాలెం,నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): దువ్వాడ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు సౌకర్యాలను మెరుగు పరచడానికి, అమృత్ సంవాద్ 5.0 ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం స్టేషన్‌లో నిర్వహించిన కన్సల్టేషన్ కమిటీ సమావేశంలో వాల్తేర్ కమర్షియల్ ఇన్‌చార్జి ఎంఎస్ రావుకు, దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ వినతిలో భాగంగా స్టేషన్‌లో ర్యాంప్‌లు, షెల్టర్లు నిర్మాణం, వాహనాల పార్కింగ్, ఫుడ్‌కోర్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎంఎస్.రావు అమృత భారత్ పథకం కింద స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. దువ్వాడ రైల్వే స్టేషన్ భవిష్యత్తులో రూపు దిద్దుకోనున్న విధానాలను, రానున్న భవిష్య ప్రణాళికను, వసతులను వివరించారు.

శివునికి అన్నాభిషేకం

వేపగుంట, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రహ్లదపురం పల్లి నారాయణపురంలో ఉన్న శివాలయంలో స్వామివారికి గురువారం అన్నాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము 4 గంటల నుంచి శివుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు.

ఇంకుడు గుంతలు తవ్వుదాం: బొండా జగన్

కూర్మన్నపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రతి వర్షపు చుక్కను రక్షించడానికి అందరి ఇళ్ల దగ్గర ఇంకుడు గుంతలు తవ్వాలని, అలా చేసే నీటి బ్యాంకులను బావి తరాల వారికి అందించవచ్చని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ అన్నారు. 87వ వార్డు తిరుమల నగర్‌లో గురువారం ఆయన పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీ వాసులతో నీటిని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తిరుమల నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

అంబుజా సిమెంట్ కంపెనీ అంశాన్ని కౌన్సిల్ అజెండాలో చేర్చాలని వినతి



మేయర్ పీలాశ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం కార్పొరేటర్ గంగారావు

విశాఖపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధి పెదగంట్యాడలో ఏర్పాటు చేయ తలపెటిన అంబుజా సిమెంట్‌కంపెనీ అంశాన్ని కౌన్సిల్ అజెండాలో చేర్చాలని కోరుతూ సీపీఎం కార్పొరేటర్ బి.గంగారావు మేయర్ పీలా శ్రీనివాసరావుకు గురువారం వినతి పత్రం అందజేశారు. జనావాసాల మధ్య 40 లక్షల టన్నుల ఉత్ప త్తి సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ వల్ల ప్రజలకు, పర్యావరణానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి కాబట్టి ఏర్పాటు ప్రతిపాదనను రద్దుచేయాలనికౌన్సిల్‌లో తీర్మానం చేసేందుకు వీలుగా అజెండాలో చేర్చాలని పలుమార్లు కోరినా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని లేఖలో పేర్కొన్నారు. నగరవాసుల ఆరోగ్యం, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని కౌన్సిల్‌లో చర్చించేందుకు వీలుగా 21న జరిగే సమావేశానికి టేబుల్ అజెండాగా చేర్చాలని గంగారావు విజ్ఞప్తి చేశారు.

గ్యాస్ ప్రాజెక్టుల విస్తరణతో జీవనోపాధికి నష్టం

» బ్రెజిల్ సదస్సులో 'సమత' రవి



మాట్లాడుతున్న సమత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి

సాగర్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్లోబల్ సౌత్ దేశాల్లో జరుగుతున్న భారీ గ్యాస్ ప్రాజెక్టులను నిలువరించాలని డిమాండ్ చేస్తూ బ్రెజిల్‌లో జరిగిన కాప్ 30వ క్లైమేట్‌ఛేంజ్ సదస్సుకు భారత్ నుంచి విశాఖపట్నంకు చెందిన సమత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మైన్స్ మినరల్ అండ్ పీపుల్స్ (ఎంఎంఅండ్‌పీ) జాతీయ ఛైర్‌పర్సన్ రెబ్బాప్రగడ రవి పాల్గొని అంతర్జాతీయంగా పలు డిమాండ్లు ప్రవేశపెట్టినట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నవంబరు 19న భారీ గ్యాస్‌ప్రాజెక్టులను నిలువరించాలని డిమాండ్ చేస్తూ గ్లోబల్ సౌత్ దేశాలు అయిన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాల్లో వేలాదిమంది చేపడుతున్న నిరసన కార్యక్రమాల దృష్ట్యా కాప్-30 సదస్సు విశిష్టత సంతరించుకుందన్నారు. సదస్సులో భారత్‌లోని తూర్పు తీర ప్రాంత ఆదివాసీ సమాజాల తరఫున మాట్లాడినట్లు తెలిపారు. భారతలో నివసిస్తున్న ఆదివాసీ, మత్స్యకార ప్రజలు తరతరాలుగా భూమితో , సముద్రంతో ఐక్యతగా జీవిస్తున్నారని, కానీ పెరుగుతున్న గ్యాస్ విస్తరణ అక్కడ తీరప్రాంతాల ప్రజలు , మత్స్యకారుల జీవనోపాధి, జీవన విధానాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా భూమి,గాలి, నీరు ,అడవులు, కలుషితమవుతున్నాయన్నారు. సముద్ర మట్టం పెరుగుదల,వాతావరణం మార్పులు నడుమ భారత్‌లో తీరప్రాంతాల ప్రజల మనుగడ దెబ్బతింటోందని వివరించారు. భారత భవిష్యత్తును కాపాడాలంటే ఆదివాసీ భూములను ఫాసిల్ ఇంధన కంపెనీలకు తాకట్టు పెట్టడం వెంటనే ఆపాలని ఆయన పిలుపునిచ్చారు. భూమి, సముద్రాల రక్షణ కోసం ప్రజల స్వరం మరింత బలంగా మారుతోందని, దీనిపై పలు ప్రపంచ దేశాలు భారత్‌కు విశేష స్పందన తెలియజేశాయని తెలిపారు. గ్లోబల్ సౌత్‌లో అన్ని కొత్త గ్యాస్, ఎల్ఎన్జీ ప్రాజెక్టులను తక్షణం రద్దు చేయాలి, ఫాసిల్ ఇంధన సబ్సిడీలను రద్దుచేసి, 100శాతం ప్రజాకేంద్రీకృత పునర్వినియోగ శక్తికి పెట్టుబడులు మళ్లించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. కాప్-30లో గ్లోబల్ సౌత్ ప్రజలు గొంతుకలు వినిపించేలా అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు.

విద్యార్థి అదృశ్యంపై ఫిర్యాదు



మోహనరావు(ఫైల్)

గోపాలపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదైందని గోపాలపట్నం పోలీసులు తెలిపారు.. విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం కొత్తరేగ గ్రామానికి చెందిన చొక్కాపు మోహనరావు(16) సింహాచలం దేవస్థానం సంస్కృతోన్నత ఎయిడెడ్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 18న రాత్రి 8 గంటల సమయం నుంచి మోహనరావు హాస్టల్‌లో కనిపించలేదు. విద్యార్థి అదృశ్యమైన విషయాన్ని పాఠశాల సిబ్బంది అతని కుటుంబీకులకు తెలిపారు. వారు బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ తెలియలేదు. వార్డెన్ ఫిర్యాదు మేరకు గోపాలపట్నం పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

చోరీ కేసులో వార్డు బాయ్ నిందితుడు

ఎంవీపీ కాలనీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం వెంకోజీపాలెంలోని మెడికవర్ ఆసుపత్రిలో ఈసీజీ తీయించుకున్న మహిళ మెడలోని గొలుసు మాయం కేసులో ఎంవీపీ పోలీసులు వార్డు బాయ్‌ను గురువారం అరెస్టు చేశారు. ద్వారకా జోన్ నేర విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.చక్రధరరావు తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 16న రుక్మిణి అనే మహిళ అనారోగ్యంతో మెడికవర్ ఆసుపత్రిలో చేరారు. ఆమెకు సహాయకురాలిగా కోడలు చిన్మయేశ్వరి ఉన్నారు. అదే రోజు రాత్రి రోగిని ఈసీజీ పరీక్ష కోసం తీసుకువెళ్లగా, పరీక్ష అనంతరం రుక్మిణి మెడలోని 28 గ్రాముల బంగారు గొలుసు మాయమైంది. పిర్యాదు అందుకున్న ఎంవీపీ పోలీసులు ఎస్‌ఐ రవికుమార్ ఆధ్వర్యంలో చురుగ్గా దర్యాప్తు చేశారు. వివిధ సీసీ ఫుటేజీల పరిశీలన అనంతరం వార్డు బాయ్‌గా పనిచేస్తున్న సువ్వాన త్రినాథ్(51) గొలుసు చోరీ చేసినట్లు నిర్థారణకు వచ్చారు. నిందితుడు పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలం జగన్నాథపురం గ్రామంలోని కనకం వీధికి చెందినవాడు. విశాఖపట్నంలోని అప్పుఘర్ దరి మువ్వలవారి వీధిలో నివాసం ఉంటున్నాడు. నిందితుడి నుంచి బంగారం రికవరీ చేసి రిమాండుకు తరలించారు.

విశ్రాంత హెచ్ఎం వీరభద్రరావు కన్నుమూత

పెందుర్తి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేసిన కోరాడ వీరభద్రరావు కొంతకాలంగా అస్వస్థతో బాధపడుతూ ఎన్ఏడీ కొత్త రోడ్డులో ఆయన స్వగృహంలోనే గురువారం కన్నుమూశారు. శౌంత్యాం మాస్టారుగా పెందుర్తిలో సుపరిచితులైన ఆయన 1983లో సరిపల్లి యూపీ పాఠశాలకు హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించారు. పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత, విద్యా ప్రమాణాలు పెంపొందించిన ఆయన హయాంలోనే యూపీ పాఠశాలను జడ్పీ పాఠశాలగా ఉన్నతికి కృషి చేశారు. జీతంలో సగభాగం ప్రతిభ గల పేద విద్యార్థులకు ఫీజులు కట్టేందుకే కేటాయించేవారు. వీరభద్రరావు మాస్టార్ భార్య విశ్రాంత ఉపాధ్యాయురాలు, కుమారుడు వివేక్ రిజర్వ్ బ్యాంకు ఉద్యోగి. వీరభద్రరావు మృతి పట్ల పూర్వ విద్యార్థులు, సహ ఉద్యోగులు, కాలనీ వాసులు సంతాపం తెలిపారు.



విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో ప్రేమ్‌కుమార్

శతశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం

» డీఈవో ప్రేమ్‌కుమార్

గోపాలపట్నం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో ప్రేమ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను డీఈవో గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీ విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక వసతులపై ఆరాతీశారు. ఆధార్‌ను నవీనికరణ చేయించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ మెరుగైన ఉత్తీర్ణత కోసం కృషి చేయాలని అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో దివాకర్, పాఠశాల హెచ్‌ఎంలు వేణుగోపాల్, స్వర్ణలత పాల్గొన్నారు.

జీతాలను లక్ష్యాలతో ముడి పెట్టడం సరికాదు

» కార్మిక సంఘాల నాయకులు



నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

పెదగంట్యాడ/ఉక్కుటౌన్‌షిప్ నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కార్మికుల జీతాలకు, ఉత్పత్తి లక్ష్యాలకు ముడి పెట్టడం సరికాదని, ఇందుకు సంబంధించి స్టీల్ ప్లాంట్ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాలు గురువారం స్టీల్‌ప్లాంట్ బీసీ గేటు వద్ద ధర్నా నిర్వహించాయి. స్టీల్‌ప్లాంట్ ట్రేడ్ యూనియన్ నాయకులు డి.ఆదినారాయణ,మంత్రి రాజశేఖర్, జె.అయోధ్యరామ్, దొమ్మేటి అప్పారావు, పీవీ రమణ మూర్తి తదితరులు మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యం కార్మిక చట్టాలను పట్టించుకోకుండా కార్మికులను ఇబ్బంది పెడుతుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం వెంటనే వీడాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏ కర్మాగారంలో లేని విధంగా ఉత్పత్తి లక్ష్యాలను కార్మిక జీతాలతో ముడిపెడుతూ సర్క్యులర్ జారీ చేసిందన్నారు. ఈ ధర్నాలో పలువురు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి త్రిఫ్ట్ సొసైటీ విశేష కృషి

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): త్రిఫ్ట్ సొసైటీలో సభ్యత్వం ఉన్న స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి సొసైటీ విశేష కృషి చేస్తోందని ప్లాంట్ సీఐటీయూ కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ అన్నారు. ఇటీవల కాలంలో మృతిచెందిన ముగ్గురు సొసైటీ సభ్యుల కుటుంబాలకు రూ.1 లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ప్లాంట్ సొసైటీ కార్యాయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతి తక్కువ వడ్డీతో సభ్యులకు రుణాలు మంజూరు చేస్తున్నామని అన్నారు. అయితే ఇటీవల కాలంలో ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులను తొలగించి ఇతర రాష్ట్రాలకు చెందిన కాంట్రాక్టు కార్మికులను తీసుకువచ్చి పనులు చేయించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల వల్లే పరిసరాల పరిశుభ్రత

మల్కాపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులు వల్లే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటున్నాయని కార్పొరేటర్ ఫుర్రె పూర్ణశ్రీ సురేశ్ పేర్కొన్నారు. 59వ వార్డులో జీవీఎంసీ పారిశుధ్య సిబ్బందికి దుస్తులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ నిధులతో ఈ దుస్తులను అందజేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే గణబాబు ద్వారా పారిశుధ్య కార్మికుల నియామకాలు జరుగతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ సీహెచ్.రామ్మోహన్‌నాయుడు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఏడీ జంక్షన్ ప్రాంతంలో..

ఎన్ఏడీ.జంక్షన్: జీవీఎంసీ 90వ వార్డులో పారిశుధ్య కార్మికులకు కార్పొరేటర్ బొమ్మిడి రమణ గురువారం దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ నిధులతో ఈ దుస్తులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆయా దుస్తులను క్రమం తప్పకుండా వాడాలని, అదే విధంగా ఇతర భద్రతా చర్యలు పాటిస్తూ పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుచ్చిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన్ విద్యార్థులకు ఉద్యోగాలు

అగనంపూడి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 130 మంది విద్యార్థులకు వివిధ కోర్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ అరుంధతి తెలిపారు. ఈసీఈ నుంచి 86, ఈఈఈ నుంచి 44 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని వెల్లడించారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. అనంతరం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్ అధ్యాపకులు సత్కరించారు.

రాష్ట్ర ఖోఖో పోటీలకు అక్కిరెడ్డిపాలెం విద్యార్థులు

అక్కిరెడ్డిపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అక్కిరెడ్డిపాలెం హైస్కూల్ హెచ్‌ఎం. ఎంఎల్ఎస్ కాంతం అన్నారు. రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ఆర్.తరుణ్‌కుమార్, ఆర్.దిల్లేశ్వరిలను గురువారం ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అగనంపూడి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): అగనంపూడి సెక్షన్ కార్యాలయం పరిధి మంగళపాలెం 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, ఇండోర్ సబ్‌స్టేషన్ లైన్ల నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ ఎస్.రామకృష్ణ తెలిపా రు. ఈ సందర్భంగా డొంకాడ, బీసీ కాలనీ, కొండయ్యవలస, సాయినగర్, దానబోయినపాలెం, తలారివానిపాలెం, అండమాన్ కొండయ్యవలస, ప్రాంతీయ ఆస్పత్రి, పెదమడక, పినమడక, గల్లవానిపాలెం, శనివాడ, జాబిలిహిల్స్ పాతఅగనంపూడి, శాంతినగర్, దువ్వాడ సెక్టర్-1, సెక్టార్- 2, మంగళపాలెం, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, వెదుళ్లనరవ, గంగవరం, శెట్టిపాలెం, లంకివానిపాలెం, నంగినారపాడు, వి. కొత్తూరు, అజనగిరి గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

వేపగుంట పరిధిలో..

వేపగుంట: చెట్ల కొమ్మలు తొలగింపు, మరమ్మతుల కారణంగా 33బై 11 కేవీ సింహాద్రినగర్, పద్మావతినగర్ ఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ బి.సింహాచలం తెలిపారు. ఈ సందర్భంగా సింహాద్రినగర్, బొబ్బిలివారి వీధి, దత్తసాయినగర్, పద్మావతినగర్, మైత్రినగర్ పరిసర ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

శనివారం వస్తే 'ఉక్కు' కాంట్రాక్టు కార్మికుల్లో భయం

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): శనివారం వస్తే చాలు ఉక్కు కాంట్రాక్టు కార్మికులు భయపడిపోతున్నారు. ఈ మధ్యన ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు సుమారు 5వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారు. ప్రస్తుతం కాంట్రాక్టు కార్మికుల తొలగింపు ప్రతి శనివారం నిర్వహిస్తున్నట్టు సమాచారం. శనివారం గడిస్తే మరో వారం రోజుల పాటు తమ పనికి డోకా లేదనే పరిస్థితి ప్లాంట్‌లో కనిపిస్తోంది. ఎటువంటి ముందస్తు నోటీసులు గాని, సమాచారం గానీ ఇవ్వకుండా కాంట్రాక్టు కార్మికులను యాజమాన్యం తొలగిస్తుందని ఇంటక్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కె.వంశీకృష్ణ ఆరోపించారు.

శ్రోతల మది దోచేలా..!

'ఆకాశవాణి'లో వినూత్న కార్యక్రమాలు

సిరిపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): శ్రోతల హృదయాల్లో నిలిచిపోయేలా ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం సరికొత్త కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోంది. ప్రైవేటు రేడియో స్టేషన్లకు దీటుగా వినూత్న ప్రసారాలు అందిస్తుండటంతో ఆకాశవాణి కేంద్రానికి వన్నె తగ్గలేదు. సేవల విస్తరణ ద్వారా శ్రోతలకు మరింత దగ్గరయ్యేలా తగిన కార్యాచరణతో విశాఖ స్టేషన్ అధికారులు ముందుకు వెళ్తున్నారు. విశాఖపట్నం ఆల్ ఇండియా రేడియో(ఏఐఆర్)కు 63 ఏళ్ల చరిత్ర ఉంది (1963 ఆగస్టు 4న దీన్ని విశాఖలో ప్రారంభించారు). రెండు ప్రధాన ఫ్రీక్వెన్సీలలో ప్రసారాలను అందిస్తుండగా, ఇందులో ఒకటి మీడియం వేవ్. ఇది 927 కిలో హెర్ట్జ్(కేహెచ్‌జడ్) వద్ద ప్రసారమవుతుండగా రాష్ట్రంలోని ఉత్తర కోస్తా జిల్లాల అంతటా విశాఖపట్నం రేడియో స్టేషన్ వాణి ప్రతిధ్వనిస్తోంది. రేడియోనే ప్రధాన ప్రసార సాధనమైన నాటి రోజుల్లో ప్రతి ఇంటా ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం వాణి మాత్రమే వినిపించేది. ప్రైవేటు రేడియో స్టేషన్ల నుంచి పోటీ, డిజిటలైజేషన్ ప్రభావంతో ఆకాశవాణి స్వరం తగ్గకుండా, అన్ని వర్గాల వారికి ఉపయోగకరంగా ఉండేలా ఆల్ ఇండియా రేడియో ద్వారా కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నారు.

ఎఫ్‌ఎం రేడియోతో సేవలు విస్తృతం

- విశాఖ పరిధిలో రాజమండ్రి, శ్రీకాకుళం, కాకినాడ కేంద్రాలు
- త్వరలోనే చింతపల్లి, విజయనగరంలో ఎఫ్‌ఎం స్టేషన్లు
- అందరికీ చేరువయ్యేలా 'న్యూస్ ఆన్ ఎయిర్' యాప్





విశాఖలోని ఆకాశవాణి ప్రాంతీయ కేంద్రం

ఎఫ్‌ఎం రేడియో స్టేషన్ల విస్తరణ

ఎఫ్‌ఎం రేడియో ప్రసారాలకు ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌ఎం రేడియో స్టేషన్ల విస్తరణపై ఆకాశవాణి కేంద్రం అధికారులు దృష్టి సారించారు. 102 ఎంహెచ్‌జెడ్ (మెగా హెర్ట్జ్) వద్ద ఫ్రీక్వెన్సీ మాడ్యువల్ (ఎఫ్‌ఎం) ద్వారా రెయిన్‌బో సాగరిక ఛానల్ ప్రసారాలు అందిస్తున్నారు. ప్రస్తుతం విశాఖపట్నంతో పాటు శ్రీకాకుళం, కాకినాడ, రాజమండ్రిలో ఎఫ్‌ఎం స్టేషన్లు నిర్వహిస్తున్నారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం ద్వారా అందించే ప్రసారాలు మరింత మందికి చేరువయ్యేలా త్వరలోనే విజయనగరం, అల్లూరి జిల్లా చింతపల్లిలో ఎఫ్‌ఎం రేడియో స్టేషన్లు అందుబాటులోకి తీసుకొచ్చేలా చురుగ్గా పనులు చేస్తున్నారు.

విపత్తుల సమయంలో కీలక పాత్ర

కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ విభాగం అజమాయిషీలో కొనసాగుతున్నందున ప్రసార సాధనాలన్నింటిలో ఆలిండియా రేడియో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు ఖచ్చితమైన సమాచారాన్ని చేరవేయటంలో 'ఆకాశవాణి విశాఖ పట్నం' కేంద్రం ముందుంటోంది.. విశాఖలో హుద్‌హుద్ తుపాన్ లాంటి విపత్తుల సమయంలో ప్రచార మాధ్యమాలన్నీ మూగబోయినా, ఆకాశవాణి విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం నిరంతరాయంగా పనిచేసి అందరి మన్ననలు అందుకుంది. సముద్రతీర ప్రాంతంలోని మత్స్యకార ఇళ్లల్లో నేటికీ ఆకాశవాణి రేడియో గొంతు వినిపిస్తుంది. సముద్రంపై వేట సాగించే క్రమంలో కొంత దూరం వెళ్లాక, సెల్‌ఫోన్ సిగ్నల్ వ్యవస్థ పనిచేయదు. ఆ సమయంలో తమ వెంట తీసుకెళ్లే రేడియోనే మత్స్యకారులకు దిక్సూచిగా నిలుస్తోంది.



విశాఖ కేంద్రంగా ఉన్న ఎఫ్‌ఎం స్టూడియో

వినోదం-విజ్ఞానం

శ్రోతలు మెచ్చే రీతిలో రోజూ కార్యక్రమాల ప్రసారానికి ఆలిండియా రేడియో విశాఖ స్టేషన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. 'పోస్టు కార్డు'పై శ్రోతల మనోగతానికి నేటికీ ఆదరణ లభిస్తోందని అధికారులు చెబుతున్నారు. రైతులకు మేలు చేసేలా ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు అందిస్తున్నారు. వివిధ రంగాల్లో బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తున్న వారితో ఇంటర్వ్యూల ప్రసారం, విజ్ఞానం పెంపొందించేలా వినూత్నంగా సాగుతున్నాయి. ప్రోగ్రామ్స్, టెక్నికల్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో అధికారులు, సిబ్బంది కలిపి ఒకప్పుడు సుమారు వందమంది పనిచేశారు. ఉద్యోగ విరమణ పొందుతున్న వారి స్థానంలో కొత్తగా నియామకాలు లేని పరిస్థితి. ప్రస్తుతం అన్నివిభాగాల్లో కలిపి 60 మంది వరకు పనిచేస్తున్నారు. సిబ్బంది కొరతను అధిగమించి శ్రోతల మన్ననలు పొందేలా ఏ రోజుకారోజు సరికొత్త కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నారు.

'ప్రత్యేక యాప్'తో సేవలు విస్తృతం



ప్రైవేటు రేడియో స్టేషన్లు, డిజిటల్ మీడియా కొత్తపుంతలు తొక్కుతున్న తరుణంలో వాటికి దీటుగా ఆకాశవాణి రేడియో ప్రసారాలు అందించేలా 'న్యూస్ ఆన్ ఎయిర్' అనే యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం.. ప్లే స్టోర్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న వారు, తమ చేతిలో ఉన్న సెల్‌ఫోన్‌లోనే ప్రపంచంలోని ఎక్కడ నుంచైనా ఆకాశవాణి విశాఖపట్నం రేడియో ప్రసారాలను వినవచ్చు. దీనిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. విపత్తుల సమయంలో ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేస్తూ సత్వర సేవలు అందిస్తున్నాం.

- పీవీ రామ్‌గోపాల్, ఏఐఆర్ ప్రోగ్రామ్స్ హెడ్

క్రైం... crime news

లోకో ఢీకొని స్టీల్‌ప్లాంటులో కాంట్రాక్టర్ మృతి


భాస్కర్ కురుప్ మృతదేహం

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగంలో జరిగిన ప్రమాదంలో కేరళ రాష్ట్రం పాతనమిత్తే దరి ఆనందపల్లె ప్రాంతానికి చెందిన కేవీ భాస్కర్ కురుప్ (60) అనే కాంట్రాక్టర్ మృతిచెందారు. గాజువాకలో నివాసముంటూ పనులు చేయిస్తుంటారు. గురువారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై నుంచి బ్లాస్ట్‌ఫర్నేస్ 1, 2 విభాగాల మధ్యలో గల రైల్వే ట్రాక్ దాటుతుండగా అటుగా వెళ్తున్న లోకో ఢీకొట్టింది. ఈ సమయంలో ద్విచక్ర వాహనాన్ని లోకో కొద్ది దూరం ఈడ్చుకు వెళ్లిపోయింది. ట్రాక్‌పై భాస్కర్ కురుప్ పడిపోయారు. సమీపంలో ఉన్న ఉద్యోగులు ప్రమాదాన్ని గుర్తించి అతి కష్టం మీద ఆయనను బయటకు తీశారు. తీవ్ర గాయాలపాలైన భాస్కర్ కురుప్‌ను ఉక్కు జనరల్ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. తమకు ఫిర్యాదు అందలేదని స్టీల్‌ప్లాంట్ పోలీసులు తెలిపారు.

స్క్రాప్ దుకాణంలో అగ్నిప్రమాదం


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

కొమ్మాది, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ ఆరోవార్డులో అగ్నిప్రమాదం సంభవించింది. కొమ్మాది దరి దేవిమెట్ట ప్రాంతంలోని ఓ స్క్రాప్ దుకాణంలో గురువారం ఉదయం పెద్దఎత్తున మంటలు, పొగ వ్యాపించాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. నివాసాల మధ్య నిర్వహిస్తున్న స్క్రాప్ దుకాణానికి విద్యుత్ లేకపోవటంతో షార్ట్‌సర్క్యూట్‌కు కూడా అవకాశం లేదని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ దుకాణంలో కాగితాలు, ప్లాస్టిక్ సీసాలు, అట్టలు ఉండటంతో తక్కువ వ్యవధిలోనే మంటలు వ్యాపించాయి. ప్రమాద విషయం తెలియగానే నిర్వాహకులు తాళ్లవలసలోని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించటంతో వారు వచ్చి అరగంటపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దాదాపు రూ. 3 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఐటీఐ అభ్యర్థులకు క్యాంపస్ డ్రైవ్ రేపు

కంచరపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఐటీఐ కోర్సులు పూర్తిచేసిన యువతకు ఈ నెల 22న క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఫిట్టర్, డిప్లొమా మెకానికల్ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు. 2021-2025 మధ్య శిక్షణ పొందిన అభ్యర్థులు హాజరుకావచ్చు. హైదరాబాద్‌లోని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టం ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేపట్టనున్నట్టు తెలియజేశారు. అర్హత గల అభ్యర్థులు తమ బయోడేటాతో హాజరుకావాలని కోరారు.

జాతీయస్థాయి లాన్‌టెన్నిస్ పోటీలకు వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్


వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ కొమ్మి రమేష్

సిరిపురం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ కొమ్మి రమేష్ జాతీయ స్థాయి లాన్ టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ సంయుక్తంగా నిర్వహించిన ఏపీ సివిల్ సర్వీస్ లాన్ టెన్నిస్ పోటీలు అమరావతిలో జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల నుంచి 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ఏడుగురు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించగా, వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ రమేష్ తన క్రీడా ప్రతిభతో ఎంపికయ్యారు. డిసెంబరు 16 నుంచి 20 వరకు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరగబోయే ఆలిండియా లాన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో జాయింట్ కమిషనర్ పాల్గొంటారు. జాతీయ స్థాయిలో రమేష్ విజేతగా నిలవాలని వీఎంఆర్డీఏ అధికారులు, సిబ్బంది ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

సమన్వయంతో ఐఎఫ్ఆర్‌ను విజయవంతం చేద్దాం: కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది ఫిబ్రవరి 15-20 తేదీల మధ్య జరగనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్-2026)ను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, నావికాదళం సమన్వయంతో పనిచేద్దామని కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఐఎఫ్ఆర్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు, ఇతర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. ఐఎఫ్ఆర్‌తోపాటు మిలాన్ వేడుకలు జరగనున్నందున ఇప్పటి నుంచే పనులు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల విభాగం, గెయిల్, హెచ్‌పీసీఎల్ తదితర సంస్థలు చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. రోడ్లు, డ్రైన్లు, కాలువల ఆధునీకీకరణ, పోర్టు రోడ్‌లో మారుతి జంక్షన్ వద్ద చేపడుతున్న కల్వర్టు పనులను వేగంగా పూర్తిచేయాలన్నారు. ఆయిల్, గ్యాస్ పైపులైన్లు, కేబుళ్ల మార్పులు, ఇతర పనులు ప్రణాళికాయుతంగా చేపట్టాలన్నారు. భద్రతాపరమైన చర్యలు పకడ్బందీగా ఉండాలని, కేంద్ర సంస్థల ప్రతినిధులు, పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నావికాదళానికి చెందిన కమోడర్ అమీ మాథ్యూ ఫ్లీట్ రివ్యూ-2026, మిలాన్ నిర్వహణ, అధిపతుల రాక తదితర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. వంద మిత్రదేశాల నుంచి రానున్న ప్రతినిధులకు రవాణా, వసతి సదుపాయం కల్పించాల్సి ఉంటుందన్నారు. ఫిబ్రవరి 15 నుంచి 20 వరకు మిలాన్ విలేజ్ కార్యక్రమం కొనసాగుతుందని, 18న రాష్ట్రపతి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, 19న సిటీ పరేడ్, మిలాన్ ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. 19, 20 తేదీలలో మిలాన్ హార్బర్ ఫేజ్, 21 నుంచి 25 వరకు సీ ఫేజ్ ఉంటుందని పేర్కొన్నారు. కాన్వెంట్ జంక్షన్ నుంచి మారుతి జంక్షన్ వరకు అక్కడ నుంచి నేవల్ ఫేస్, హార్బర్ ఫేస్ వరకు, జాతీయ రహదారుల విభాగం, పోర్టు పరిధిలో రోడ్డు అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. ఫ్లైవోవర్ పనులు త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పార్కింగ్, శానిటేషన్, సిటీ బ్యూటిఫికేషన్ పనులు సమన్వయంతో పూర్తిచేయాలన్నారు. సమావేశంలో జేసీ అశోక్‌కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్‌భరత్, డీసీపీ మణికంఠ చందోలు, నేవీ అధికారులు రాజేష్‌శర్మ, ఎండీ అనూప్రజ్, వైకే. కిశోర్,ప్రవీణ్‌కుమార్, మనోజ్‌కుమార్, కె.ఎస్. మహంతి, వీరేంద్ర కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

24న జూనియర్ హాకీ ట్రోఫీ వేడుకలు

విశాఖపట్నం స్పోర్ట్స్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జూనియర్ హాకీ వరల్డ్ కప్ ట్రోఫీ వేడుకలు ఈ నెల 24న విశాఖలోని శ్రీప్రకాష్ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు హాకీ విశాఖ కార్యదర్శి ఆంజనేయరావు తెలిపారు. ఈ నెల 28 నుంచి వచ్చే నెల 10 వరకు తమిళనాడులోని చెన్నై, మధురైలో జూనియర్ హాకీ వరల్డ్ కప్ టోర్నీని పురస్కరించుకుని హాకీ ఆంధ్రప్రదేశ్ నేతృత్వంలో ట్రోఫీ ఆవిష్కరణ, భారత్ జూనియర్ బాలుర జట్టుకు శుభాకాంక్షలు తెలుపుతూ వరల్డ్ కప్ విజేతగా నిలవాలని ఆకాంక్షించి కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. దేశంలో తొలిసారిగా జూనియర్ హాకీ వరల్డ్ కప్ టోర్నీ జరగనున్న నేపథ్యంలో విశాఖలో నిర్వహించనున్న ట్రోఫీ ఆవిష్కరణ వేడుకలో జాతీయ క్రీడాకారులు హాజరవుతారని తెలిపారు.

ఆచార్య వీవీఎస్ ప్రసాద్‌కు పురస్కారం


ఆచార్య వీవీఎస్ ప్రసాద్‌కు పురస్కారం అందజేస్తున్న ఏయూ వీసీ జీపీ రాజశేఖర్

విశాఖపట్నం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్ ఇండియా మెరైన్ విభాగం విజయవాడలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో ఆచార్య వీవీఎస్ ప్రసాద్‌ను సత్కరించారు. మెరైన్ ఇంజనీరింగ్ విభాగంలో మంచి ప్రతిభ చూపినందుకు ఈ సత్కారం చేశారు. పరిశోధకుడు ప్రసాద్‌కు ఇంతటి గౌరవం లభించడంతో వీసీ జీపీ రాజశేఖర్ ఆయన్ని గురువారం ప్రత్యేకంగా సత్కరించారు. ప్రసాద్ ఇప్పటి వరకు 21 మంది పీహెచ్‌డీ విద్యార్థులకు, 170 మందికి పైగా ఎంటెక్, బీటెక్ విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. దేశీయ, అంతర్జాతీయ ప్రముఖ జర్నల్స్‌లో 153 పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు.

సముద్రంలో సాహసయాత్ర విజయవంతం


సాహసయాత్రికులకు స్వాగతం పలుకుతున్న నేవీ అధికారులు

- న్యూజిలాండ్ నుంచి టిస్ట్‌లో వచ్చిన ఇద్దరు విశ్రాంత అధికారులకు నేవల్ బేస్‌లో ఘనస్వాగతం

ఎండాడ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు విశ్రాంత రక్షణ రంగ అధికారులు సముద్రంలో టిస్టీ లాంగ్ బోట్‌లో ధైర్యంగా చేపట్టిన సాహసయాత్ర గురువారం విశాఖలోని నేవీ బేస్ వేదికగా విజయవంతంగా ముగిసింది. ఇండియన్ నేవీలో కెప్టెన్‌గా పనిచేసిన సీడీఎస్వీ ప్రసాద్, ఆర్మీ కల్నల్‌గా పనిచేసిన కె.శ్రీనివాస్‌లు క్రూయిజింగ్ యాచ్ టిస్టీలో న్యూజిలాండ్ నుంచి విశాఖకు సెయిలింగ్ అనుభవంతో యాత్ర చేపట్టి ఔరా! అనిపించుకున్నారు. నేవల్ బేస్‌లో వైస్ అడ్మిరల్ కుద్రవల్లి శ్రీనివాస్ వీరికి జెండా ఊపి స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ వీరి యాత్ర అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రపంచంలోని మహా సముద్రాలలోకి ప్రవేశించి సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని నావికుల విశిష్ట శ్రేణిలో చేరినందుకు వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల నేవీ అధికారులు, సాహసయాత్రికుల కుటుంసభ్యులు, సైనిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దరం తొలి నుంచి కలిసి సాగాం



సైనిక్ స్కూల్ కేడెట్ నుంచి నేషనల్ డిఫెన్స్ అకాడమీ వరకు మా ప్రయాణం సాగింది. సెయిలింగ్‌పై ఉన్న మమకారంతో రిటైర్ అయిన తర్వాత సాహసయాత్ర చేపట్టాం. టిస్టీలో న్యూజిలాండ్‌లోని ఒపువా నుంచి ప్రారంభించి 1150 నాటికల్ మైళ్లను అధిగమించి సోలమన్ దీవులలోని పోర్ట్ నోరాలో తొలి హాల్ట్‌తో ఫిజి, పోర్ట్ విల, కూపంగ్, బాలి, పెనాంగ్, ఫుకెట్, పోర్ట్‌బ్లెయిర్ నుంచి విశాఖకు 34 అడుగుల లాంగ్ బోట్ టిస్టీలో ప్రయాణం సాగింది. - ఆర్మీ రిటైర్డు కల్నల్ కె.శ్రీనివాస్

ఇద్దరి కల నెరవేర్చుకున్నాం



చదువు, ఉద్యోగం, విశ్రాంత జీవితంలో ఇద్దరం కలిసే ఉన్నాం. ఇద్దరికీ సెయిలింగ్ చేయాలనే ఆకాంక్ష ఉద్యోగ జీవితంలో సాధ్యం కాకపోవడంతో రిటైర్ అయ్యాక ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టాం. సముద్రం అల్లకల్లోలంతో మోకాలికి గాయమైంది. ఈ సమయంలో శ్రీనివాస్‌కి లెఫ్టినెంట్ కల్నల్ ప్రదీప్, ఆయన తనయుడు అజితేష్ సహకరించారు. పలు దేశాల సంప్రదాయాలు, సముద్రంపై ఉన్న మక్కువతో పట్టు బిగించాం. అలానే భారత్ మీద పలు దేశాలకు ఉన్న అభిమానం తెలిసి వచ్చింది. - సీడీఎస్వీ ప్రసాద్

నేడు శాసనసభాపక్ష పిటిషన్ల కమిటీ రాక

మహారాణిపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో శాసనసభా పక్ష పిటిషన్ల కమిటీ శుక్రవారం పర్యటించనుంది. సమగ్ర భూ సర్వే అంశంపై చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చేసిన ఫిర్యాదు పరిశీలనలో భాగంగా రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణంరాజు అధ్యక్షతన విశాఖలో సమావేశమవుతారు. కమిటీ ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశమవుతుంది. సమగ్ర భూ సర్వే, ఇతర భూ సంబంధిత అంశాలపై సర్వే అండ్ ల్యాండ్ రికార్డు విభాగం, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్షించి ఫిర్యాదులు స్వీకరిస్తుంది. కమిటీ సభ్యులు గంటా శ్రీనివాసరావు, గురజాల జగన్‌మోహన్, కొణతాల రామకృష్ణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు తదితరులు హాజరవుతారు. ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.